ANN తెలుగు

Follow: @ANNTELUGU

29-05-2025

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 176 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## ఎల్లుండి గ్రాండ్ ఫినాలే

### ఫైనల్ స్టేజ్‌కు మిస్ వరల్డ్ పోటీలు

- 31న తేలనున్న కిరీటం దక్కించుకునే విశ్వసుందరి
- 120 దేశాల్లో గ్రాండ్ ఫినాలే ప్రత్యక్ష ప్రసారం
- రిహార్సల్స్‌లో బిజీ బిజీగా ఉంటున్న కంటెస్టెంట్లు
- స్పోర్ట్స్, బ్యూటీ, ఫ్యాషన్, టాలెంట్, హెడ్ టు హెడ్ అంశాల్లో పోటీలు
- ప్రైజ్ మనీ భారతీయ రూపాయల్లో దాదాపు రూ.8.5 కోట్లకు పైగానే
- ఫైనల్ పోటీలకు హాజరుకానున్న సీఎం, మంత్రులు, టాలీవుడ్ బాలీవుడ్ యాక్టర్స్

5లో

టాప్ న్యూస్

## 16 వేల అప్లికేషన్లు పెండింగ్


- రాష్ట్రంలో ఆర్టీఐ చట్టం పనిచేస్తోందా?
- నిజాలు చెప్పకపోతే ఆర్టీఐ కూడా పని చేయకపోతే ఎట్లా?
- అమలు చేయకుండా సీఎం ఏదైనా నిబంధన పెట్టరా?
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ కీలక వ్యాఖ్యలు



03

## టీడీపీ సారథిగా మళ్లీ బాబే

- పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక
- 30 ఏళ్ల నుంచి చంద్రబాబుకే పార్టీ నేతలు పట్టం
- ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడి ఎంపిక
- ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ చైర్మన్ వర్ల రామయ్య ప్రకటన
- నా బలం, బలగం టీడీపీ: చంద్రబాబు
- పార్టీని మరింత సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తా
- రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం
- ప్రమాణస్వీకారం తర్వాత సీఎం కామెంట్స్



02

## తెలంగాణ రైతులకు శుభవార్త

- నిధులు విడుదల
- రూ. 51.528 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం



02



## కమిషన్ ఉద్దేశ్యమేంటి?

- ఏవి తప్పులుగా భావిస్తున్నారు?
- కాళేశ్వరంపై కేసీఆర్ స్టడీ
- గులాబీ దళపతితో హరీశ్ రావు మూడోసారి భేటీ
- కాళేశ్వరం కమిషన్ జారీ చేసిన నోటీసులపై చర్చ
- ప్రాజెక్టు, వ్యయం, డిజైన్, ఇతర అంశాల నివేదికపై చర్చలు

వివరాలు 3లో



## మా పార్టీలోకి ఏమొద్దు..

- కవిత బీఆర్ఎస్‌లోనే ఉండాలె
- వచ్చేందుకు ప్రయత్నాలు కూడా చేయొద్దు
- మీ గేమ్‌లు కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలు నడవవు
- కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి హాట్ కామెంట్స్

వివరాలు 2లో



## హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్

- సిఫార్సు చేసిన కొలీజియం
- ప్రస్తుతం త్రిపుర చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు
- కలకత్తా హైకోర్టుకు జస్టిస్ సుజయ్ పాల్ బదిలీ

వివరాలు 2లో



Kavitha Kalvakuntla
@RaoKavitha

కనీసం నన్ను సంప్రదించకుండా ఈ వార్త రాసిన పత్రికది జర్నలిజమా?? శాడిజమా ?




## కాంగ్రెస్ కూడా ఫైర్

కవితను కాంగ్రెస్ లోకి తీసుకునే ప్రసక్తేలేదని, అసలు అలాంటి చర్చే లేదంటూ కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇటీవల రాహుల్ గాంధీపై వచ్చిన కథనాన్ని.. పీసీసీ చీఫ్ మీడియా సమావేశం పెట్టి మరీ ఖండించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని మెల్లిగా ప్లాంట్ చేసే దిశగా సదరు మీడియా పనిచేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కేసీఆర్ తో పాటు కేటీఆర్, కవిత అనేకమార్లు ఆ యాజమాన్యంపై మండిపడడం మామూలైంది. బిఆర్ఎస్ అధికారిక మీడియా గ్రూపులో కూడా కవిత ట్వీట్ ను పోస్ట్ చేశారు. కవిత తాను బలపడుతూ బిఆర్ఎస్ లోనే ఉండాలని భావిస్తున్నట్లు తాజా చర్యలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. బిజెపి, కాంగ్రెస్ లు సంబరపడాల్సిన పనిలేదని ఇటీవల కవిత అమెరికా నుండి వచ్చాక ప్రకటన కూడా చేశారు. అయినా కవిత రాజకీయ ప్రయాణంపై ప్రశ్నలు ఆగడం లేదు

# జర్నలిజమా? శాడిజమా?



## కల్వకుంట్ల కవిత ఫుల్ ఫైర్

- కాంగ్రెస్ తో రాయబార ప్రచారంపై భగ్గు
- బీజేపీ ప్రచారమంటూ కాంగ్రెస్ ఫైర్
- ఇటీవల రాహుల్ మీద వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఆగ్రహం
- ఒక్క పోస్ట్ తో.. తేల్చేసిన కవిత .. పార్టీ మార్పు ప్రచారంపై ఆగ్రహం

3లో

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక్క పోస్ట్ తో తనపై జరుగుతున్న ప్రచారానికి తెరదించారు. గత కొద్దిరోజులుగా పార్టీ పెట్టబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మించి, కాంగ్రెస్ తో సంప్రదింపుల్లో ఉందంటూ వచ్చిన కథనాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం ప్రదర్శించారు. ఇది జర్నలిజమా? శాడిజమా? అంటూ ఆంధ్రజ్యోతి కథనాల మీద ఫేక్ అంటూ రాసి ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. - మహా, హైదరాబాద్



# ఛాలెంజ్..

## ఏ రాష్ట్రంలోనూ 50 వేల జాబ్స్ ఇవ్వలేదు

## మేము ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలిచ్చాం

- దళితులు చెప్పులు కుట్టుకోవాలా?, యాదవులు గొర్రెలు కాసుకోవాలా?
- ఇంట్లోవాళ్లకే కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చుకున్నారు
- ఉద్యోగాలను అడ్డుకుంటునోళ్లను ప్రజలు నిలదీయాలి
- గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి ఉన్న తేడా అదే
- సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడలేదు.. అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి ఇస్తే వచ్చింది
- గురుకుల అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్
- విద్య కోసం ఖర్చుకు వెనకాడబోం: డిప్యూటీ సీఎం భట్టి

**మహా:** తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 59 వేల ఉద్యోగాలిచ్చిందని, గత ప్రభుత్వం మాత్రం ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్లు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని సెటైర్లు వేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు.

మిగతా 2లో

## ఎన్డీఎస్ఏ నివేదిక తప్పుల తడక

### అశాస్త్రీయ పద్ధతుల్లో ఎన్డీఎస్ఏ రిపోర్ట్

- కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న రాజకీయాలే చిల్లర
- ఎల్అండ్‌టీ పూర్తిగా తిరస్కరించడంతో మీకు చెంపపెట్టు
- కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాలు
- మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**మహా:** క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్అండ్‌టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని

మిగతా 2లో

## సీఎం ఇంట్లో కీలక భేటీ

### మంత్రులకు రేవంత్ విందు

**పార్టీలో మార్పులు.. తాజా పరిణామాలపై చర్చ**

**ఏడు పార్లమెంట్‌లపై మీనాక్షి సమీక్ష**

**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులకు డిన్నర్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ నెల 30న మంత్రివర్గ విస్తరణ, కార్యవర్గ కూర్పుపై నేతలకు అధిష్టానం పిలుపునిచ్చిన నేపథ్యంలో సీఎం ఇంట్లో డిన్నర్ పార్టీ ఏర్పాటు చేయడంపై ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ విస్తరణ జరిగితే ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులకు స్థానచలనం ఉండే అవకాశాలు ఉన్నట్టు ప్రచారముంది. మరోవైపు ముఖ్యమంత్రి, మంత్రులకు సంబంధం లేకుండా ఏకపక్షంగా జరుగుతున్న సమావేశాలపై ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది.

మిగతా 2లో



## అంతా మీ ఇష్టమా?

### వ్యక్తిగత ఎజెండాతో పార్టీకి నష్టం

- ముందు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి
- లీడర్లు లైన్ దాటితే కఠిన చర్యలు తప్పవు
- వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం
- ప్రెస్ మీట్ పెట్టాలంటే అనుమతి తీసుకోవాల్సిందే
- బీజేపీ నేతలపై తీరుపై స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి తీవ్ర అసహనం



**మహా:** తెలంగాణలోని పార్టీ నేతల తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి. కిషన్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇటువంటి ధోరణులను సహించేది లేదని, గీత దాటితే కఠిన చర్యలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు.

మిగతా 2లో



# ఛాలెంజ్..

## ఏ రాష్ట్రంలోనూ 50 వేల జాబ్స్ ఇవ్వలేదు

## మేము ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలిచ్చాం

- దళితులు చెప్పులు కుట్టుకోవాలా?, యాదవులు గొర్రెలు కాసుకోవాలా?
- ఇంట్లోవాళ్లకే కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చుకున్నారు
- ఉద్యోగాలను అడ్డుకుంటునోళ్లను ప్రజలు నిలదీయాలి
- గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి ఉన్న తేడా అదే
- సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడలేదు.. అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి ఇస్తే వచ్చింది
- గురుకుల అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్
- విద్య కోసం ఖర్చుకు వెనకాడబోం: డిప్యూటీ సీఎం భట్టి

(మొదటిపేజీ తరువాయి)

పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్1లో 89 శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదని, మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### రాజకీయ కుట్రతో..


బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకు మాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.

### కార్పొరేట్‌కు ధీటుగా..

గురుకుల విద్యార్థులు దేశానికే మార్గదర్శకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. విద్య కోసం ఖర్చుకు వెనకాడబోమని చెప్పారు. యంగ్ ఇండియా స్కూళ్లలో అన్ని రకాల పిల్లలు చదువుకుంటారని అన్నారు. 25 ఎకరాలకు తగ్గకుండా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి స్కూళ్లు లేవని అన్నారు. తారతమ్యాలు లేని సమాజం నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. అధికారాన్ని హోదాగా కాకుండా.. సేవగా భావిస్తామన్నారు. సంపద పెంచి పేదలకు పంచాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇవ్వలేదని..తాము వచ్చాక ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలిచ్చామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాము ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఉన్నత శిఖరాలకు చేరులంటే చదువు ఒక్కటే మార్గం అని చెప్పారు. కార్పొరేట్ కు ధీటుగా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తామన్నారు. అన్నా అని పిలిస్తే అందుబాటులో ఉంటానన్నారు.

# ఎన్డీఎస్ఏ నివేదిక తప్పుల తడక

(మొదటిపేజీ తరువాయి)



తేలిపోయింది అన్నారు. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారు.

**ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి..**

ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా శరవేగంగా పునరుద్ధరించిన సంగతి మరిచిపోయి, మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం అత్యంత దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌పై బురద జల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్ - బీజేపీ, ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెర తీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో.. దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# మా పార్టీలోకి ఏమొద్దు..

- కవిత బీఆర్ఎస్‌లోనే ఉండాలె
- వచ్చేందుకు ప్రయత్నాలు కూడా చేయొద్దు
- మీ గేమ్‌లు కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలు నడవవు
- కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి హాట్ కామెంట్స్

**మహా:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న ప్రచారంపై కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి స్పందించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లోకి ఎట్టి పరిస్థితుల్లో రావొద్దని, వచ్చేందుకు ప్రయత్నాలు కూడా మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పాపపు ఆలోచనలు తీసుకు వచ్చి కాంగ్రెస్ కేడర్‌ను దెబ్బతీయాలనే భావన తమకు తెలుసన్నారు. కవిత బీఆర్ఎస్ పార్టీలోనే ఉండాలని కోరారు. ఇదంతా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అని, బీఆర్ఎస్ వైఫల్యాలు, నిర్లక్ష్యంలో ఆమె పాత్ర కూడా ఉన్నదన్నారు. పూర్తి స్థాయిలో శిక్ష అనుభవించకుండా పార్టీ మారి పక్కకు తప్పుకోవాలని కవిత ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి గేమ్‌లు కాంగ్రెస్ ప్రభుత్వంలో నడవవు అంటూ కామెంట్స్ చేశారు. అయితే బీఆర్ఎస్‌లో కొనసాగలేకపోతే కొత్త పార్టీ పెట్టుకోవాలని సామ రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# సీఎం ఇంట్లో కీలక భేటీ

## మంత్రులకు రేవంత్ విందు

### పార్టీలో మార్పులు.. తాజా పరిణామాలపై చర్చ

### ఏడు పార్లమెంట్‌లపై మీనాక్షి సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)



ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జిలతో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి బుధవారం ఆకస్మికంగా నిర్వహించిన సమావేశాలపై పార్టీ పెద్దల్లో చర్చకు దారితీసినట్లు తెలిసింది. సీఎం, పీసీసీ చీఫ్ లేకుండా నేరుగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలతో భేటీ కావడాన్ని పార్టీ పెద్దలు సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది. పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలపై సీఎం, మంత్రులు చర్చించినట్లు తెలిసింది. పద్ధతి ప్రకారం ప్రభుత్వాన్ని, పార్టీని ముందుకు తీసుకువెళ్తుంటే, వీటిని ప్రోత్సహించేలా, మళ్ళీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా చర్యలుండాలని.. కానీ వెనక్కులాగే పంథా మంచిదికాదన్న భావనతో పలువురు ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర ఇన్‌ఛార్జిగా మీనాక్షి నటరాజన్ వచ్చాక పార్లమెంట్ ల వారీగా సమావేశాలు నిర్వహించారు. అప్పటినుండి ఇప్పటిదాకా ఎలాంటి పురోగతి లేకపోగా.. ఇపుడు మళ్ళీ హడావుడిగా సమావేశం నిర్వహించడం వల్ల ప్రయోజనమేంటని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గురువారం జైహింద్ యాత్రలో సీఎం పాల్గొననుండగా, మళ్ళీ ఢిల్లీ వెళ్తారా.. లేదా చూడాలి. కార్యవర్గ కూర్పు, పార్టీ అంశాలు, పదవుల భర్తీ అంశాల్లో ఎదురవుతున్న సమస్యలపై పార్టీ ముఖ్యులు ఏదో ఒకటి తేల్చుకోవాలన్న అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది.

**చకచకా మీనాక్షి సమీక్ష**

పార్లమెంట్ లోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మీనాక్షి నటరాజన్ సమీక్ష జరిపారు. చాలా నియోజకవర్గాల వన్ టు వన్ మీటింగ్ లు రెండు, మూడు నిమిషాల్లోనే ముగిశాయి. పెద్దపల్లి, ఆదిలాబాద్, మల్కాజ్ గిరి, మెదక్ తో పాటు మొత్తం ఏడు పార్లమెంట్లపై సమీక్ష జరిపారు. మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు కలవగా, ఆ కోటాలో ఇప్పటికే రెండు పదవులు ఇచ్చామని చెప్పినట్లు తెలిసింది. ఇక వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్, రాజ్ ఠాకూర్, బొజ్జుతో పాటు పలువురు నేతలు మంత్రి పదవులపై తమ ఆశ, అర్హతను వివరించారు. జగ్గారెడ్డి తనకు ఏ పదవి ఇచ్చినా ఓకే, ఇవ్వకున్నా ఓకే తాను కాంగ్రెస్ కు సేవచేయడమే సంతోషంగా భావిస్తానని చెప్పినట్లు తెలిసింది.

# తెలంగాణ రైతులకు శుభవార్త

## నిధులు విడుదల

### రూ. 51.528 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం




**మహా:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వ్యవసాయ శాఖ వారు పంటనష్టం అంచనవేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దాదాపు 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించి 5,528 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించిన రూ.51.528 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మంజూరు చేసింది. ఈ నిధులను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని త్వరలోనే నష్టపోయిన రైతుల అకౌంట్లలో జమ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి 36,424 ఏకరాలు, మొక్కజొన్న 3,266 ఎకరాలు, జొన్న 470 ఎకరాలు, ఉద్యాన పంటలు 6,589 ఎకరాలు, ప్రత్తి 4753 ఎకరాలలు మరియు ఇతర పంటలు 477 ఎకరాలలో (ప్రాణహిత వరదల మూలంగా సంభందించిన నష్టం) పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. అయితే మే నెలలో జరిగిన పంటనష్టానికి సంభందించి నివేదిక కూడా సిద్దంచేసి ఈ వారమే పంపగా, వాటికి సంబంధించిన నిధులు మంజూరు కావల్సి ఉన్నదని మంత్రి తెలియజేశారు.

# టీడీపీ సారథిగా మళ్లీ బాబే

## పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక

- 30 ఏళ్ల నుంచి చంద్రబాబుకే పార్టీ నేతలు పట్టం
- ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడి ఎంపిక
- ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ చైర్మన్ వర్ల రామయ్య ప్రకటన
- నా బలం, బలగం టీడీపీ: చంద్రబాబు నాయుడు
- పార్టీని మరింత సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తా
- రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం
- ప్రమాణస్వీకారం తర్వాత ముఖ్యమంత్రి కామెంట్స్






**మహా:** టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికయ్యారు. ఈ మేరకు టీడీపీ నాయకులంతా ఆయనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి టీడీపీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. మహానాడు రెండో రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటివరకు 25 మహానాడులు నిర్వహించారు. జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు.

### 40 ఏళ్లకు ప్రణాళిక..

మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం చంద్రబాబు మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని, తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందన్నారు. నా బలం, బలగం టీడీపీ.. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని మరింత సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయని, పార్టీ తరపున రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నామని వెల్లడించారు. టీడీపీ అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశామని గుర్తు చేశారు. నక్సలిజం రూపుమాపడానికి నిరంతరం పోరాడిన టీడీపీ.. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచిందని చెప్పారు. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమగా మారుస్తానని చెప్పామన్నారు. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి టీడీపీ కారణమని వెల్లడించారు. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నామని, వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# అంతా మీ ఇష్టమా?

(మొదటిపేజీ తరువాయి)



పార్టీ కార్యాలయాన్ని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు, ప్రచారాలకు వాడుకుంటున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆఫీసులో కేవలం పార్టీ విధానాలకు అనుగుణంగానే మాట్లాడాలని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరూ ప్రవర్తించకూడదని ఆయన సూచించారు. ముఖ్యంగా, నేతలు ఇష్టానుసారంగా ప్రెస్ మీట్లు నిర్వహించి, వ్యక్తిగత దూషణలకు దిగడంపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట పార్టీ నాయకులు ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టాలంటే కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ నిబంధన తనతో సహా పార్టీలోని ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులు హుందాగా ప్రవర్తించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. బీజేపీ అంటే సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన బాధ్యత గల పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ప్రజలు పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారని, అలాంటి వారికి న్యాయం జరిగేలా నేతలు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, అనవసర వివాదాలు సృష్టిస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన మరోసారి హెచ్చరించారు. నేతలందరూ సమష్టిగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్

## సిఫార్సు చేసిన కొలీజియం

- ప్రస్తుతం త్రిపుర చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు
- కలకత్తా హైకోర్టుకు జస్టిస్ సుజయ్ పాల్ బదిలీ



**మహా:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ పేరును సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం త్రిపుర చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ అపరేష్ ఉన్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అధ్యక్షతన మే 26న జరిగిన సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలు చేశారు. జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను రాజస్థాన్ నుంచి మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను త్రిపుర నుంచి తెలంగాణకు హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు జార్ఖండ్ నుంచి త్రిపుర హైకోర్టుకు, జస్టిస్ కేఆర్ శ్రీరామ్ మద్రాస్ నుంచి రాజస్థాన్ హైకోర్టుకు, తెలంగాణ సీజే తడకమల్ల వినోద్ కుమార్‌ను మద్రాస్ సీజేగా బదిలీ చేయాలని కొలిజియం ప్రతిపాదనలు చేసింది.

**గతంలో ఎక్కడ పని చేశారంటే..**

అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తర్వాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# 16 వేల అప్లికేషన్లు పెండింగ్

## రాష్ట్రంలో ఆర్టీఐ చట్టం పనిచేస్తోందా?

- నిజాలు చెప్పకపోతే ఆర్టీఐ కూడా పని చేయకపోతే ఎట్లా?
- అమలు చేయకుండా సీఎం ఏదైనా నిబంధన పెట్టరా?
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ కీలక వ్యాఖ్యలు



**మహా:** రాష్ట్రంలో ఆర్టీఐ చట్టం పని చేయడం లేదని, 16 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. ప్రభుత్వం ఆర్టీఐ ద్వారా 24 ప్రశ్నలకు సమాధానం చెప్పలేదని, ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలపై అడిగితే ఆ శాఖ ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లో ప్రభుత్వం ఉన్న శాఖలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కూడా నిర్వీర్యం అయిపోయిందని విమర్శించారు. దేశంలో సమాచార హక్కు చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, గతంలో వారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చిన చట్టాలను అమలు చేయకూడదు అన్నట్లుగా ఏదైనా నిబంధన ఉందో దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. జనవరి 31న తమ పార్టీ తరపున ఆర్టీఐ కన్సల్టెంట్ గంజి శ్రీనివాసరావు పేరుపై 27 ప్రశ్నలకు సంబంధించిన దరఖాస్తులు ఇచ్చినట్లు తెలిపారు. నెలపాటు ఎలాంటి స్పందన రాలేదు. 12 మార్చి ఫస్ట్ అప్పీల్ దాఖలు చేశామన్నారు. ఫస్ట్ అప్పీల్ తర్వాత ఆర్థిక శాఖకు 27 ప్రశ్నలతో పాటు మరిన్ని వివరాలు పంపామని, సమాచార హక్కు చట్టం ప్రకారం మాకు ఆ జవాబులు రావాలని డిమాండ్ చేశారు.

### కేంద్రంపై నిందలు మోపుతున్నారు

ఇప్పటి వరకు 45 రోజులు అయినా స్పందన లేని ఆర్టీఐ అసలు తెలంగాణలో పని చేయడం లేదని రాణి రుద్రమ మండిపడ్డారు. విపక్ష పార్టీగా, దేశంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీగా అడిగితే స్పందించకపోతే, సాధారణ పౌరులు ఎవరిని ఆశ్రయించాలని లిఖితపూర్వక సమాధానాలు ఎలా అందాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, ఇతర నాయకులు నిజాల లెక్కలు తెలియకుండా కేంద్రంపై నిందలు మోపుతూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ అప్పులు తీసుకుంది, ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ కూడా అప్పులు తీసుకుంటోంది. వాటి వివరాలను కూడా అడిగినా ఇంతవరకు ఏ సమాధానం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు మాట్లాడే అబద్ధాలు ప్రజల్లోకి వెళ్తుంటే నిజాలను తెలుసుకోవడానికి తాము ఆర్టీఐని ఆశ్రయించామన్నారు. నిజాలు చెప్పకపోతే ఆర్టీఐ కూడా పని చేయకపోతే ఎవరిని ఆశ్రయించాలని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, ఆర్టీఐ ప్రకారం పని చేయడం ప్రారంభించాలని కోరారు.

# కమిషన్ ఉద్దేశ్యమేంటి?

## ఏవి తప్పులుగా భావిస్తున్నారు?

- కాళేశ్వరంపై కేసీఆర్ స్టడీ
- గులాబీ దళపతితో హరీశ్ రావు మూడోసారి భేటీ
- కాళేశ్వరం కమిషన్ జారీ చేసిన నోటీసులపై చర్చ
- ప్రాజెక్టు, వ్యయం, డిజైన్, ఇతర అంశాల నివేదికపై చర్చలు



**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అని మాజీ సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు చిన్నచిన్న ఇబ్బందులు ఏర్పడితే కమిషన్ ఏర్పాటుచేసి, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్టు నిర్మాతను విచారణకు పిలిపించడం గౌరవం అనిపించుకోదని కేసీఆర్ భావిస్తున్నారు. అయినా.. విచారణకు హాజరుకావాలని డిసైడ్ అయ్యారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు ఉద్దేశ్యం ఈ విచారణ ద్వారా మరోసారి ప్రపంచానికి చెప్పాలని, వైఫల్యాలుగా చేస్తున్న ప్రచారం తిప్పికొట్టాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడోసారి బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ నేత హరీశ్ రావు సమావేశమయ్యారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన నోటీసులపై ఇద్దరూ ఫామ్‌హౌస్‌లో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. కమిషన్ నోటీసుల నేపథ్యంలో వచ్చే నెల 5న కేసీఆర్, 9న హరీశ్ రావు విచారణకు హాజరు కానున్నారు. ఈ విచారణల్లో కమిషన్ అడిగే ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి, ఎటువంటి స్టాండ్ తీసుకోవాలనే దానిపై ఈ ఇద్దరు నేతలు సమాలోచన జరిపినట్లు తెలిసింది. ఇప్పటికే న్యాయనిపుణులను సంప్రదించిన కేసీఆర్, హరీశ్ రావు.. చట్టపరమైన అంశాలపై దృష్టి సారించినట్లు సమాచారం. గతంలో కమిషన్ ముందు హాజరైన అధికారులు, ఇంజినీర్ల నుంచి వివరాలను సేకరించినట్లు కూడా బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ విచారణ కొనసాగిస్తోంది. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యంతో పాటు తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు వంటి అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం.

**కమిషన్ అడిగే ప్రశ్నలేంటి?**

కమిషన్ అడిగే ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి? కమిషన్ ఉద్దేశ్యమేంటి? ఏ అంశాలపై కమిషన్ ఫోకస్ పెట్టింది. ఏవి తప్పులుగా భావిస్తోంది. ఆనాడు నిధులు ఏ ప్రాతిపదికను కేటాయించారు? డిజైన్లు, ఇతర అంశాలపై అభ్యంతరాలను ఖాతరు చేయకుండా ఎందుకు వేగంగా ముందుకెళ్ళారు? వంటి ప్రశ్నలు అడిగితే ఏ విధంగా చెప్పాలని కేసీఆర్, హరీష్ రావుతో పాటు న్యాయనిపుణులతో చర్చించారు. గతంలో కమిషన్ ఏ అంశాల మీద ఫోకస్ పెట్టింది. వారిని ఏం అడిగింది.. కమిషన్ ప్రశ్నలకు అధికారులు ఎటువంటి సమాధానాలు ఇచ్చారు. వంటి అంశాలపై కేసీఆర్ లోతుగా చర్చించినట్లు సమాచారం. త్వరలో విచారణకు హాజరవబోతున్న నేపథ్యంలో కేసీఆర్ అన్ని విధాలుగా సిద్ధమవుతున్నారు. కేసీఆర్ నేరుగా హాజరుకావాలని భావిస్తున్నా, న్యాయనిపుణులు వర్చువల్ గా హాజరుకావాలని సూచిస్తున్నారు.




### కాంగ్రెస్ కూడా ఫైర్

కవితను కాంగ్రెస్ లోకి తీసుకునే ప్రసక్తేలేదని, అసలు అలాంటి చర్చే లేదంటూ కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇటీవల రాహుల్ గాంధీపై వచ్చిన కథనాన్ని.. పీసీసీ చీఫ్ మీడియా సమావేశం పెట్టి మరీ ఖండించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని మెల్లిగా ప్లాంట్ చేసే దిశగా సదరు మీడియా పనిచేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కేసీఆర్ తో పాటు కేటీఆర్, కవిత అనేకమార్లు ఆ యాజమాన్యంపై మండిపడడం మామూలైంది. బిఆర్ఎస్ అధికారిక మీడియా గ్రూపులో కూడా కవిత ట్వీట్ ను పోస్ట్ చేశారు. కవిత తాను బలపడుతూ బిఆర్ఎస్ లోనే ఉండాలని భావిస్తున్నట్లు తాజా చర్యలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. బిజెపి, కాంగ్రెస్ లు సంబరపడాల్సిన పనిలేదని ఇటీవల కవిత అమెరికా నుండి వచ్చాక ప్రకటన కూడా చేశారు. అయినా కవిత రాజకీయ ప్రయాణంపై ప్రశ్నలు ఆగడం లేదు

# జర్నలిజమా? శాడిజమా?



**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక్క పోస్ట్ తో తనపై జరుగుతున్న ప్రచారానికి తెరదించారు. గత కొద్దిరోజులుగా పార్టీ పెట్టబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మించి, కాంగ్రెస్ తో సంప్రదింపుల్లో ఉందంటూ వచ్చిన కథనాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం ప్రదర్శించారు. ఇది జర్నలిజమా? శాడిజమా? అంటూ ఆంధ్రజ్యోతి కథనాల మీద ఫేక్ అంటూ రాసి ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. ఉదయం నుండే తెలంగాణ జాగృతి నేతలు దీనిని ఖండిస్తూ, ఇలాంటి ప్రచారాన్ని విమర్శిస్తూ పోస్టులు పెట్టగా.. అసలు కవిత బిఆర్ఎస్ ను వీడదని, అంతా ప్యాచప్ అయిందని లేదా దెయ్యాలపై తర్వాత ఏం చేయబోతున్నారన్న అంశంపై స్పష్టతనివ్వలేదు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

సొంతంగా రాజకీయ పార్టీ పెట్టబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఓ ఎంపీ కూడా దీనిపై ప్రకటన చేశారు. అయితే ఒక దినపత్రికలో వచ్చిన కథనం క్లిప్పింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. "కనీసం నన్ను సంప్రదించకుండా ఈ వార్త రాసిన పత్రికది జర్నలిజమా?? శాడిజమా?" అంటూ ఆమె ప్రశ్నించారు. కవిత చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. కొంతకాలంగా తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. జాగృతికి అనుబంధ సంఘాలను వరుసగా ప్రకటించడం, సంస్థ కార్యకలాపాలను విస్తరించడం వంటి పరిణామాలతో ఆమె కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం పార్టీ అధ్యక్షుడు, తన తండ్రి కేసీఆర్‌కు ఆమె ఒక లేఖ రాయడం, ఆ తర్వాత అమెరికా పర్యటనకు వెళ్ళే ముందు జాగృతి అనుబంధ సంఘాల బాధ్యులను ప్రకటించడం వంటివి ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి. సామాజిక మాధ్యమాల్లో ఏకంగా పార్టీ పేరు కూడా ఖరారైందని, కేసీఆర్ పంపిన దూతలతో కవిత జరిపిన మంతనాలు విఫలమయ్యాయని కథనాలు వెలువడ్డాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కవిత తన కొత్త పార్టీని ప్రకటిస్తారంటూ విస్తృతంగా వార్తలు వచ్చాయి. అయితే, ఇందుకుభిన్నంగా కాంగ్రెస్ తో సంప్రదింపుల ప్రచారాన్నే కవిత ఖండించారు. ఓవైపు తన సంస్థను బలోపేతం చేసుకుంటూ టిబిజికెఎస్ తోనే తమ సంస్థ కలిసి పనిచేస్తుందని చెప్పారు. మరోవైపు కేటీఆర్ పై కేసును ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

# యువత జీవితాల్లో వెలుగులు

## జూన్ 2న శాంక్షన్ లెటర్ల పంపిణీ


రాష్ట్ర జీడీపీ సైతం పెరిగేందుకు చాన్స్... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాజీవ్ యువ వికాసం అమలుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



**మహా:** గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేషన్ల ద్వారా మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహించారని, కానీ ప్రజా ప్రభుత్వం మనసుపెట్టి రూపొందించిన రాజీవ్ యువ వికాసం గతానికి చాలా భిన్నంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని లక్షలాదిమంది యువత శక్తి సామర్థ్యాలపై అపార విశ్వాసంతో ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడి సాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సహాయంతో యువత జీవితాల్లో వెలుగులు నిండాలని, అంతేగాక రాష్ట్ర జీడీపీ సైతం పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన రాజీవ్ యువ వికాసం అమలు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. మొత్తం ఎనిమిది వేల కోట్ల పెట్టుబడితో ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున మానవ వనరుల వినియోగం జరుగుతుందన్నారు. వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతాయని, తద్వారా రాష్ట్ర జీడీపీ పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉన్నదన్నారు. జూన్ 2న సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల మధ్య ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులందరికీ శాంక్షన్ లెటర్లు అందజేయాలని నిర్ణయించారు.

# 'పద్మశ్రీ' ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నా: మంద కృష్ణ మాదిగ



**మహా :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని.. ఈ అవార్డు ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పద్మశ్రీ పురస్కారం ఎమ్మార్పీఎస్ శ్రేణులు, ఉద్యమానికి దక్కిన గౌరవమని, జాతికి అండగా ఉన్న సమాజానికి వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నామని అన్నారు. లక్ష్యం కోసం పనిచేస్తే గుర్తింపు, గౌరవం వస్తుందనడానికి తనకు వచ్చిన పురస్కారమే నిదర్శనమని మంద కృష్ణ అన్నారు.

**బాధ్యత మరింత పెంచింది..**

కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, చంద్రబాబు.. వర్గీకరణ లక్ష్యానికి చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంద కృష్ణ అన్నారు. పద్మశ్రీ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, సమాజానికి రుణపడి ఉన్నామని, ఎమ్మార్పీఎస్ లక్ష్యం వర్గీకరణ అయినప్పటికీ సమాజం కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర్యం అనంతరం అపరిష్కృతంగా ఉన్న అంశాలపై దృష్టి పెడతామన్నారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళతామని, మేధావులు, సంఘాలు, రాజకీయ వర్గాలతో చర్చించి భవిష్యత్ అజెండా రూపొందించుకుని ముందుకు వెళతామని స్పష్టం చేశారు. దేశంలో పెండింగ్ సమస్యలపై పోరాడతామని, ఆర్ఎస్ఎస్ నుంచి ఎర్రజెండా మేధావుల వరకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు.



# ఎన్టీఆర్ కు ప్రధాని మోదీ నివాళి

- గొప్ప దార్శనికుడని ఎన్టీఆర్ అని కొనియాడిన మోదీ
- ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు వెల్లడి
- నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్న ప్రధాని

**మహా :** నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన నటించిన పాత్రలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మోదీ ఆయనకు నివాళులర్పించారు. తెలుగు సినీ రంగంలో ఎన్టీఆర్ విశిష్ట నటుడని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఎన్టీఆర్ నుంచి ఎంతో ప్రేరణ పొందామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు.

# స్టూడెంట్స్ షాక్‌ల మీద షాక్‌లు


- వీసా ఇంటర్వ్యూలు నిలిపేయాలని ఎంబసీలకు ఆదేశం
- ట్రంప్ సర్కార్ మరో పిడుగు

**మహా :** స్టూడెంట్స్ కు ట్రంప్ సర్కార్ శాపంలా మారింది. అడ్డదిడ్డంగా నిబంధనలు పెడుతూ వారి భవిష్యత్తుతో ఆటలాడుకుంటోంది. తాజాగా స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూలను ఆపేయాలని యూఎస్ ఎంబసీలకు ఆర్డర్ పాస్ చేసింది. తదుపరి ఆజ్ఞలను ఇచ్చేవరకు ఎలాంటి వీసాలను ఇవ్వొద్దని చెప్పింది. అమెరికాలో ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూఎస్ ఎంబసీల్లో స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూలను నిలిపేయాలని ఆదేశించింది. నెక్స్ట్ గైడ్ లైన్స్ వచ్చే వరకు అడిషనల్ స్టూడెంట్ లేదా ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసా అపాయింట్ మెంట్స్ కాన్సిల్ చేయాలని చెప్పింది. దీంతో అమెరికాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు భారీ షాక్ తగలనుంది. భారత దేశం నుంచి అమెరికాకు వేలల్లో చదువుకోవడానికి వెళతారు. ఇప్పుడు వీసాలనే ఇవ్వకపోతే వారి ఆశలన్నీ అడియాశలుగా మిగిలిపోనున్నాయి. దీనికన్నా ముందు నిన్న ఇంకో షాక్ కూడా ఇచ్చారు ట్రంప్. అమెరికాలో చదువుకుంటున్న అంతర్జాతీయ విద్యార్థులు పై ఉక్కుపాదం మోపారు. ఇప్పటికే విద్యా వీసా నిబంధనలు పాటించని వేల మంది ఫారిన్ విద్యార్థులు వీసాలను, చట్టబద్ధమైన హోదాలను తొలగించారు. ఈ నేపథ్యంలో తాజాగా అమెరికాలోని భారత విద్యార్థులకు మరో షాకిచ్చింది ట్రంప్ ప్రభుత్వం. అమెరికాలో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు తమ విద్యా వీసా నిబంధనలను ఖచ్చితంగా పాటించకపోతే, వీసా రద్దయే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రతిరోజు క్లాసులకు రాకపోయినా, కోర్సును మధ్యలోనే వదిలేసినా, యూనివర్సిటీలకు ముందస్తు సమాచారం లేకుండా డ్రాపౌట్ అయినా వీసాలు రద్దు రద్దవడమే కాకుండా భవిష్యత్తులో US వీసా దరఖాస్తుకు కూడా అర్హత లేకుండా పోతుందని.. ఇండియాలోని అమెరికన్ ఎంబసీ విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేసింది.

# నేడు జై హింద్ యాత్ర సభ


హాజరు కానున్న సీఎం రేవంత్, మంత్రులు.. ర్యాలీని విజయవంతం చేయాలని టీపీసీసీ చీఫ్ పిలుపు

**మహా:** 'జై హింద్ యాత్ర' ర్యాలీని విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాల నుండి కేజీఆర్ కన్వెన్షన్ వరకూ నేడు జైహింద్ యాత్ర ర్యాలీ నిర్వహించనున్నారు. ఆపరేషన్ సిందూర్‌ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీ పార్టీ వైఖరిని ఎండగట్టడం, భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ యాత్ర, సభను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించేందుకు బుధవారం ఆయన హాజరై జిల్లా నాయకులతో సమావేశం అయ్యారు. జైహింద్ యాత్ర ర్యాలీ అనంతరం ఏర్పాటు చేస్తున్న సభకు జనసమీకరణ భారీగా జరిగేలా చొరవ చూపాలని నాయకులను పీసీసీ అధ్యక్షుడు ఆదేశించారు.



# రాజ్యసభకు కమల్‌హాసన్

- అధికారిక ప్రకటన చేసిన డీఎంకే



**మహా:** ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఎంఎన్ఎం పార్టీకి ఒక రాజ్యసభ సీటను ఇస్తున్నట్లు తమిళనాట అధికార పార్టీ డీఎంకే ప్రకటించింది. ఈ మేరకు బుధవారం ట్వీట్ చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం కమల్ పార్టీకి ఎగువసభ స్థానాన్నిసీఎం స్టాలిన్ కేటాయించారు. ఈ క్రమంలో ఎంఎన్ఎం పార్టీ అభ్యర్థిగా కమల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం లాంఛనం కానుంది. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు సీట్లు ఉన్నాయి. తమిళనాడుకు చెందిన ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం 2025 జూలై 25న ముగియనుంది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది. ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు డీఎంకే ప్రకటించింది. అందులో ఒక స్థానానికి ఎంఎన్ఎంకు కు కేటాయించింది. ఇప్పటికే రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాలకు ఎస్ ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మాను కేటాయించినట్లు ప్రకటనలో పేర్కొంది.

EDITORIAL సంపాదకీయం

# తెలంగాణలో జీ.వో నెం:3ను పునరుద్ధరించాలి

## ఏజెన్సీ ఆదివాసులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి






- సొగబోయిన పాపారావు
ఆదివాసీ విద్యార్థి సంఘం
(ఎఎస్ యు)
రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు
సెల్ :9989828774

ఆదివాసీ సమాజాన్ని, ఆదివాసి అస్తిత్వాన్ని, ఆదివాసి ఆత్మగౌరవాన్ని అంతం చేసేందుకు ఏజెన్సీలోకి వలసవాదులు, గిరిజనేతరులు క్రమక్రమంగా ఏజెన్సీ హక్కులు,చట్టాలను కాలరాస్తూ అన్ని విధాలుగా కొల్లగొడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు దక్కవలసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సైతం ఆక్రమిస్తూ ఆదివాసుల నోటి దగ్గర ఉన్న కూడు కూడా లాక్కుంటున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఏజెన్సీ 5వ షెడ్యూల్డ్ భూభాగంలో అడవి బిడ్డల హక్కులను, భూములను, రిజర్వేషన్లను దర్జాగా అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో జీ.వో నెం:3 సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించి సామాజిక న్యాయాన్ని సమాధి చేశారు. ఆదివాసులు అడవి బిడ్డలు నాగరికత సమాజానికి దూరంగా జీవిస్తూ అనుక్షణం దిన దిన గండంగా తమ మనుగడ కోసం అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాటి ఆదివాసీల పోరాటాలను చూసి చలించిపోయి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నాడు. 1986సంవత్సరంలో జీ.వో నెం:275ను జారీ చేశాడు. ఆదివాసి అడవి బిడ్డలకు 100% రిజర్వేషన్ అవకాశాన్ని కల్పిస్తూ మరో 18 జీవోలను కూడా జారీ చేశాడు. నేటి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలో ఏజెన్సీ టీచర్లు, వీఆర్ఓ , వీఆర్ఏ , ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, డిప్యూటీ సర్వేయర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీస్ శాఖ, ఆశ్రమ పాఠశాల అసిస్టెంట్లు వంట కుక్కు, కమాటీ, వాచ్మెన్, స్వీపర్లు వివిధ ఉద్యోగాల్లో సుమారు 50 వేల మంది ఆనాటి ఆదివాసి నిరుద్యోగ యువత ఉద్యోగాల ద్వారా లబ్ధి పొందారు. 1998వ సంవత్సరంలో జీ.వో నెం: 275ను కొందరు వలసవాద గిరిజనేతరులు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు. 1998లో గిరిజన సంక్షేమ పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 275 జీవోను పునరుద్ధరించాలని ఆదివాసి సమాజం ఊవెత్తున ఉద్యమాలను ఉదృతం చేశారు. ఆ ఉద్యమాలను చూసిన ఆదివాసులపై అభిమానంతో ఆనాటి జిల్లా కలెక్టర్ శ్రీ గిరిధర్ గారు 275 జీవో స్థానంలో మరో రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖకు సిఫార్స్ చేశాడు. కలెక్టర్ గారి సిఫారసులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ 275 జీవో స్థానంలోనే జీ.వో నెం:3 నీ 10 1 2000 సంవత్సరం జారీ చేసింది. ఆదివాసీ సమాజంలో ఆదివాసులకు, ఆదివాసులచే విద్యని బోధించడం, నిరుద్యోగాన్ని తొలగించడం ముఖ్య ఉద్దేశం కానీ ఆచరణలో వలసవాదులైన లంబాడీలకే అత్యధిక ఉద్యోగాలు పొందిన చరిత్ర సజావ సాక్ష్యంగా నిలుస్తుంది. ఫలితంగా ఆదివాసీ సమాజంలో ఉపాధి, ఉద్యోగలు ఇక పగటి కలగానే మారే అవకాశం ఉంది. ఆదివాసులకు 100% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పటికీ సగం చట్టవిరుద్ధంగా వలస వచ్చిన లంబాడీలు దోచుకున్నారు. ఏమాత్రం ఆదివాసులకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 (2) ప్రకారం వలసవాదులు, గిరిజనేతరులు ఏజెన్సీలో నివసించడానికి అవకాశం లేనప్పుడు అదే ఏజెన్సీలో ఉద్యోగాలు ఎలా చేస్తారో? ఆదివాసులకు ప్రస్తుతం పాలిస్తున్న రాజకీయ పార్టీలు, న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. సుప్రీంకోర్టు సమత జడ్జిమెంట్ లో ఏజెన్సీలో కూడా ప్రభుత్వాన్ని గిరిజనేతరుడు గానే చూడాలని తీర్పు వెలువరించిన విషయం మర్చిపోయారా..? 2001 నా జీ.వో నెం:3 నీ సమర్థిస్తూ హైకోర్టు ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఆదివాసులు కనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్ ను సుప్రీం కోర్టులో గిరిజనేతరులైన బోడ వెంకటేశ్వర్లు, లీలా ప్రసాదులు సవాల్ చేశారు. 2002 సంవత్సరంలో జరిగిన సుప్రీంకోర్టు వాదనలు గిరిజనేతరులకు స్టే ఇచ్చుటకు నిరాకరించింది. సుప్రీంకోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలాలు చేయడం వల్ల 2000 సంవత్సరం నుండి 2008 వరకు ఏజెన్సీ డీఎస్సీలను యధావిధిగా కొనసాగించారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో 9 జిల్లాలలో సుమారు 2000 వేలకు పైగా ఆదివాసులు ఉపాధ్యాయగా నియామకాలు పొందారు. అనంతరం వలసవాదులు, గిరిజనేతరులు కుట్రలు కుయుక్తాలతో జీ.వో నం: 3 నీ సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే సుప్రీం కోర్ట్ 224 2020న రద్దు చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు అందనంత దూరంగా అడవులకు పరిమితం చేసింది. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ హక్కుల కోసం.. ఆత్మగౌరవం కోసం ఆదివాసి ప్రజలు ఆగ్రహంతో అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ లో మా ఊర్లో మా రాజ్యం... మా ఉద్యోగాలు మాకే కావాలి అంటూ ఆదివాసి ఐక్య సంఘాల జేఏసీ, ఆదివాసి ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీల ఆధ్వర్యంలో మన్యంలో మరో పోరాటానికి సిద్ధమయ్యారు. బందులు, రాస్తారోకలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, రైల్ రోకోతో ఉద్యమం ఊవెత్తున ఆగ్రహ జ్వాలలు అలుముకున్నాయి. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని స్థానిక ఆదివాసులకే ఉద్యోగా అవకాశాలు కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటిస్తూనే రద్దు అయిన జీ.వో నం:3ను పునరుద్ధరించేందుకు చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదివాసి ఆడబిడ్డ మంత్రి సీతక్క ఆదివాసి బిడ్డగా చొరవ తీసుకొని తమ ఆదివాసి బిడ్డల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అటు ప్రభుత్వం ఇటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి తెలంగాణలో జీ.వో నెం:3కు పునర్జీవం పొయ్యాలని ఆదివాసీ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఆదివాసి సమాజం కోరుకుంటుంది.

# కరోనా ప్రమాద ఘంటికలు





ప్రపంచవ్యాప్తంగా కరోనా మళ్ళీ బుసలు కొడుతోంది. ప్రధానంగా అగ్రరాజ్యం అమెరికా లో కరోనా మహమ్మారి పంజా విసిరింది. కొవిడ్1 వేగంగా వ్యాపిస్తూ ఆందోళన కలిగిస్తుండగా, వందల సంఖ్యలో మరణాలు నమోదవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ముఖ్యంగా కొత్తగా వెలుగులోకి వచ్చిన ఎన్బీ.1.8.1 వేరియంట్ ఈ ఉద్ధృతికి ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు, భారతదేశంలో కూడా కొవిడ్ కేసులు పెరుగుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత తక్కువగా ఉండటం కొంత ఊరటనిచ్చే అంశంగా చెబుతున్నారు. అమెరికా వాతావరణానికి ఇది ప్రతికూలంగా మారిందని విశ్లేషిస్తున్నారు. గత నెల రోజులుగా అమెరికాలో ప్రతి రోజు వందకు పైగా కోవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఇక వారానికి సగటున 350 వరకు కొవిడ్ మరణాలు నమోదవుతున్నాయని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మరణాల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో నమోదవుతున్న కొవిడ్ కేసుల్లో అత్యధికం ఎన్బీ.1.8.1 వేరియంట్ వల్లనేనని సీడీసీ వెల్లడించింది. చైనాతో పాటు ఇతర ఆసియా దేశాల్లో కూడా ఈ వేరియంట్ కారణంగానే కేసులు పెరుగుతున్నట్లు సమాచారం.

**భారత్‌లోనూ ప్రభావం**

భారతదేశంలో కూడా కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగావేయికి పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ, ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు భరోసా ఇస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ, సాధారణ నివారణ చర్యలు పాటిస్తే సరిపోతుందని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రధానంగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో కేసులు ఎక్కువగా నమోదవుతున్నప్పటికీ, గత కొవిడ్ వేవ్‌లతో పోలిస్తే ప్రస్తుత ఇన్ఫెక్షన్ల సంఖ్య చాలా తక్కువగానే ఉందని వైద్యులు తెలిపారు. కొవిడ్ బారిన పడుతున్న వారిలో వ్యాధి తీవ్రత కూడా తక్కువగా ఉంటోందని, అత్యధిక శాతం మంది రోగులకు ఓపీడీ (ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్)లోనే చికిత్స అందించి పంపిస్తున్నామని వెల్లడించారు. దగ్గు, గొంతు నొప్పి లేదా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఇళ్లకే పరిమితమై వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉందని వైద్యులు నిర్ధారించి, సూచిస్తే తప్ప మిగిలిన వారు బూస్టర్ డోస్ తీసుకోవాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. భారత వాతావరణానికి వీటిని తట్టుకునే శక్తి ఉందని విశ్లేషిస్తున్నారు.

## ప్రతిరోజూ కొత్త వేరియంట్ కేసులు

పిల్లలు, వయసు పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ వైరస్ ప్రాణాంతకంగా మారుతోందని నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాషింగ్టన్, కాలిఫోర్నియా, న్యూయార్క్ సిటీ, వర్జీనియా వంటి రాష్ట్రాల్లో ప్రతిరోజూ కొత్త వేరియంట్ కేసులు బయటపడుతున్నాయని అధికారులు తెలిపారు. విమానాశ్రయాల్లో విదేశీ ప్రయాణికులకు నిర్వహిస్తున్న పరీక్షల్లో చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి వస్తున్న వారిలో ఈ ఎన్బీ.1.8.1 వేరియంట్‌ను గుర్తిస్తున్నారు.



# మానవులకు మరణం లేదు

## .. ప్రముఖ శాస్త్రవేత్త సంచలన ప్రకటన



**మహా:** నానోబోట్‌ల ద్వారా 2035 నాటికి మానవులు మరణంపై ఆధిపత్యం సాధించవచ్చని గూగుల్ మాజీ శాస్త్రవేత్త రే కుర్జ్‌వీల్ చెప్పారు. నానోబోట్స్ మానవ రక్తంలోకి ప్రవేశించి వ్యాధులను నయం చేస్తాయని, ఈ సూక్ష్మ యంత్రాలు భవిష్యత్తును ముందే అంచనా వేస్తాయని చెబుతున్నారు. ఈ మేరకు పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలోనే ఇవి మార్కెట్ లో అందుబాటులో వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీని గురించి ప్రముఖ న్యూరో సర్జన్ రంగనాథన్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. నానో రోబోట్స్ మనిషి జీవన పరిణామాలను, జీవించే కాలాన్ని పెంచడానికి నిత్య పరిశోధనలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే రే కుర్వెల్ అనే శాస్త్రవేత్త మనిషి జీవన పరిణామాన్ని పెంపొందించడానికి రోబోలను తయారు చేస్తున్నారట. ఇవి అత్యంత చిన్నవిగా ఉంటాయని, రక్తం ద్వారా శరీరంలో ప్రవేశిస్తాయని రంగనాథన్ వెల్లడించారు. ఈ రోబోలు 2035 నాటికి మార్కెట్ లో అందుబాటులోకి వచ్చేస్తాయని వెల్లడించారు. ఈ నానో రోబోలు చాలా ప్రత్యేకమైనవని రంగనాథన్ వెల్లడించారు. వీటిని రక్తం ద్వారా శరీరంలోకి పంపిస్తారట. ఆ రోబోకు ప్రత్యేకమైన కోడ్ విధానంలో శరీరంలో ఎలాంటి భాగంలో ఎలాంటి రోగాన్ని నివారించాలి అనేది స్పష్టంగా చెబుతారట. దాని ద్వారా శరీరంలోని రోగాన్ని ఈ రోబో నాశనం చేసేసి బయటికి వచ్చేస్తుందట.

## శరీరంలోకి రోబోలు

సాధారణంగా క్యాన్సర్‌కు లేదా ఇతర ఏదైనా వ్యాధులకు చికిత్స చేసేటప్పుడు శరీరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా డ్యామేజ్ ఏర్పడుతుంటుంది. అయితే ఈ రోబోల వల్ల ఆ సమస్యలు ఉండవు. ఇవి చాలా చిన్నగా ఉండడంతో పాటు కేవలం సమస్య ఉన్న ప్రాంతాన్ని మాత్రమే ఇది ప్రభావితం చేస్తుంది. మిగిలిన ప్రాంతాలకు ఇది ఎలాంటి హాని చేయదు. దీని వల్ల రోగం తొందరగా నయం అవడంతో పాటు, హాని కూడా చాలా తక్కువగా ఉంటుంది. అయితే అసలు మనిషికి మరణం ఉండదని కాదు, వయసు రీత్యా వచ్చే మరణాలు ఉండడని ఆయన పేర్కొన్నారు. మనిషికి మరణానికి గురి చేసే కొన్ని కణాలను ఈ రోబో ద్వారా తీసేస్తే ఇక మరణం ఉండదని పేర్కొన్నారు. కానీ కొన్ని వ్యాధుల బారిన పడిన వారిని రక్షించడం మాత్రం కష్టమని పేర్కొన్నారు. ఇవి అందుబాటులోకి వస్తే కచ్చితంగా మనిషి జీవన పరిమాణం పెరగడంతో పాటు ఎక్కువ కాలం బతికే అవకాశం ఉంటుందట.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# ఎల్లుండి గ్రాండ్ ఫినాలే

## ఫైనల్ స్టేజ్‌కు మిస్ వరల్డ్ పోటీలు

- 31న తేలనున్న కిరీటం దక్కించుకునే విశ్వసుందరి
- 120 దేశాల్లో గ్రాండ్ ఫినాలే ప్రత్యక్ష ప్రసారం
- రిహార్సల్స్‌లో బిజీ బిజీగా ఉంటున్న కంటెస్టెంట్లు
- స్పోర్ట్స్, బ్యూటీ, ఫ్యాషన్, టాలెంట్, హెడ్ 2 హెడ్ అంశాల్లో పోటీలు
- ప్రైజ్ మనీ భారతీయ రూపాయల్లో దాదాపు రూ.8.5 కోట్లకు పైగానే
- ఫైనల్ పోటీలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి, మంత్రులు, టాలీవుడ్ బాలీవుడ్ యాక్టర్స్



**మహా:** మిస్ వరల్డ్ 2025 పోటీల తుది ఘట్టం నగరంలోని హైటెక్స్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరగనుంది. రెండ్రోజుల్లో కీరిటం ఏ దేశం కైవసం చేసుకోబోతున్నరో తేలిపోనుంది. హైదరాబాద్ హైటెక్స్‌లోని నాలుగో హాల్‌లో గ్రాండ్ ఫినాలే పోటీలు నిర్వహిస్తున్నారు. అందాల పోటీలు అర్ధరాత్రి వరకు జరగనుండగా.. ఈ మేరకు పర్యాటక శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 109 దేశాల నుంచి అందాల భామలు, విదేశీ మీడియా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, టాలీవుడ్, బాలీవుడ్ సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు ఈవెంట్‌లో పాల్గొననున్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఇప్పటికే వారికి ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు చేపడుతున్నారు. ఫైనల్ పోటీలకు 3000 మందికి మాత్రమే పాసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

**ప్రైజ్ మనీ ఎంతంటే..**

క్వార్టర్ ఫైనల్‌కు చేరిన నలభై మంది అందాల భామలు ఫైనల్‌లో ప్రపంచ సుందరి కిరీటం కోసం పోటీ పడతారు. ఇప్పటివరకు స్పోర్ట్స్ ఛాలెంజ్‌లో ఒకరు, హెడ్ టు హెడ్ ఛాలెంజ్‌లో నలుగురు, టాలెంట్ ఛాలెంజ్‌లో ఒకరు, బ్యూటీ విత్ ఏ పర్పస్ విభాగం నుంచి నలుగురు, టాప్ మోడల్ పోటీల్లో నలుగురు, మొత్తం 14 మంది విజేతలై ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో క్వార్టర్స్‌కు చేరారు. మిగతా 26 మందిని అమెరికాకరేబియన్, యూరప్, ఆఫ్రికా, ఆసియాఓషియానా ఖండాల వారీగా న్యాయనిర్ణేతలు ఎంపిక చేయనున్నట్లు మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. ఇండోనేసియా, వేల్స్ భామలు 2 పోటీల్లో విజేతలుగా నిలిచారు. ఆ ప్రకారం టాప్40లో ఇప్పటివరకు 12 బెర్తులు మాత్రమే ఖరారయ్యాయి. అంటే ఇంకా 28 మందిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. టాప్ 40లో కూడా ఒక్కో ఖండం నుంచి 10 మంది ఉండేలా ఎంపిక చేస్తారు. ఆ తరువాత రౌండ్‌లో వీరిలోంచి టాప్ ఇరవై మందిని తీసుకుంటారు. ఒక్కొక్క ఖండం నుంచి ఐదు మంది ఉంటారు. ఇక అంతిమ ఘట్టానికి ముందు టాప్ 8 అంటే ఒక్కో ఖండం నుంచి ఇద్దరిని ఎంపిక చేస్తారు. ఆ తర్వాత ఒక్కో ఖండం నుంచి ఒక్కొక్కరే అంటే నలుగురు అంతిమంగా కిరీటం కోసం మిగులుతారు. వీరిలో ఒకరు విజేతగా, మిగిలిన ముగ్గురు 1, 2, 3 రన్నర్‌ప్‌గా నిలుస్తారు. ప్రైజ్ మనీ భారతీయ రూపాయల్లో దాదాపు రూ.8.5 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం.










## ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషన్ మల్టీ మీడియా ఆఫీస్ ప్రారంభోత్సవం

**బాలాపూర్ మహా:** ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషన్ మల్టీ మీడియా ఆఫీసును దిల్షుక్ నగర్,మూసారంబాగ్ నూతన ఆఫీసును తెలంగాణ కౌన్సిల్ హయర్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్,ఇమేజ్ గ్రూప్ ఆఫ్ క్రియేటివిటీ ఎడ్యుకేషన్ ఫౌండర్,సీఈవో కుమార్ ప్రారంభించారు. భారతదేశం లో గత 29 సంవత్సరాలుగా అత్యంత అనుభవజ్ఞులైన,సృజనాత్మకత డిజిటల్ మీడియా సంస్థ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాల,మల్టీమీడియా ఎంటర్టైన్మెంట్ సెక్టార్ కౌన్సిల్ యొక్క గుర్తింపు ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషనల్ సంస్థ పొందని ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. సీ టెక్,జనరేషన్ ఏఐ లో ప్రవేశాలు ప్రారంభించామని దిల్షుక్ నగర్ ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషనల్ ఇంచార్జ్ వెంకటేశ్వర రాజేంద్రన్ తెలిపారు. యానిమేషన్,VFX, గేమింగ్, UI/UX డిజైన్,మేషన్ గ్రాఫిక్స్ మొదలైన వివిధ రంగాలలో విద్యార్థులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ యుగం లో కృత్రిమ మేధస్సు ఉపయోగించుకునే అవకాశాలు కల్పించుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఈ కోర్స్ లు నేర్చుకోవడం ద్వారా అధిక డిమాండ్ ఉన్న ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని వెంకటేశ్వర రాజేంద్రన్ తెలిపారు. మా సంస్థలో శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని వెంకటేశ్వర రాజేంద్రన్ అన్నారు.

## అన్నదాతలకు శుభవార్త

### 14 రకాల పంటలకు ఎంఎస్‌పీ పెంపు

- వరి క్వింటాల్‌కు ధర రూ. 69 పెంచిన సర్కార్
- తాజా పెంపుతో రూ. 2,369 చేరిన వరి క్వింటా ధర
- ఎంఎస్‌పీ కోసం రూ. 2.70 లక్షల కోట్లు కేటాయింపు
- రైతులకు వడ్డీ రాయితీ కింద రూ. 15 వేల 642 కోట్లు కేటాయింపు
- బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం
- ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం.. కీలక నిర్ణయాలు



**మహా:** రైతులకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్ చెప్పింది. 202526 మార్కెటింగ్ సీజన్‌లో 14 ప్రధాన ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరల పెంపునకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల పెట్టుబడిపై కనీసం 50 శాతం లాభాలు ఉండేలా కనీస మద్దతు ధరను నిర్ణయించారు. వరికి క్వింటాకు రూ. 69 కనీస మద్దతు ధర పెంచారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని బద్వేల్‌నెల్లూరు మధ్య నాలుగు లేన్ల హైవే నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అత్యధికంగా ఒడిశలు (క్వింటాలుకు రూ.820), రాగులు (క్వింటాలుకు రూ.596), పత్తి (క్వింటాలుకు రూ.589), నువ్వులు (క్వింటాలుకు రూ.579) పంటలకు మద్దతు ధరను పెంచాలని సిఫార్సు చేశారు. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 1011 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50 శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

**4 లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం..**

కేంద్ర కేబినెట్ రోడ్లు, రైల్ లైన్లకు సంబంధించి కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. బద్వేల్‌నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం తెలిపింది. 3,653 కోట్ల రూపాయలతో బద్వేల్‌నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణ చేపట్టనుంది. వార్ధాబల్లార్షా నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. వీటితో పాటు రత్లాంవార్ధా మధ్య రైల్వే లైన్‌కు ఆమోదం తెలిపింది.

**ఏ పంటకు ఎంత ఎంఎస్‌పీ పెంచారంటే..**

వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటాలు 69 రూ పెంపు
జొన్నలు క్వింటా రూ. 328 పెంపు
సజ్జలు క్వింటా రూ.150 పెంపు
రాగులు క్వింటా రూ.596 పెంపు
మొక్కజొన్న క్వింటా రూ.175 పెంపు
కందిపప్పు క్వింటా రూ.450 పెంపు
పెసర్లు క్వింటా రూ.86 పెంపు
మినుములు క్వింటా రూ.400 పెంపు
వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు
పొద్దుతిరుగుడు క్వింటా రూ.441 పెంపు
సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు
కుసుములు క్వింటా రూ.579 పెంపు
వలిసెలు క్వింటా రూ.820 పెంపు
పత్తి క్వింటా రూ.589 పెంపు

# ఏసీబీకి చిక్కిన ఆర్ఐ

## అవినీతి అధికారులపై ఏసీబీ పంజా

- 12 లక్షలు డిమాండ్ చేసిన ఆర్ఐ
- 9 లక్షలకు కుదిరిన ఒప్పందం
- పై అధికారులకు చెల్లించాలన్న ఆర్ఐ కృష్ణ
- ఏసీబీని సంప్రదించిన బాధితుడు బాలకృష్ణ


ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో భూ విషయంలో ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణ డబ్బులు డిమాండ్ చేశాడంటూ, ఏసీబీ అధికారులను ఇమిడి బాలకృష్ణ సంప్రదించారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న ఎసిబి అధికారి ఆనంద్, మూడు గంటలపాటు ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, ఎమ్మార్వో సునీత రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఐ కృష్ణలను విచారించారు.
బాధితుడు బాలకృష్ణ మాట్లాడుతూ...12 లక్షల రూపాయలు ఇస్తే తన భూమికి సంబంధించిన రికార్డును సరి చేస్తానని ఆర్ఐ తెలపడంతో తొమ్మిది లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు బాధితుడు తెలిపాడు. నాలుగు లక్షలు అడ్వాన్స్ గా ఇవ్వమనడంతో, తాను నాలుగు లక్షలు కూడా సమకూర్చలేని పరిస్థితిలో ఉన్నానని తెలిపిన కనికరం లేకుండా మాట్లాడాలని బాధితుడు వాపోయాడు. రెవెన్యూ అధికారులు గత మూడు నెలలుగా తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని, దీంతో రెవెన్యూ అధికారుల పనితీరుతో విసిగిపోయిన బాలకృష్ణ, ఏసీబీ అధికారులను సంప్రదించానట్లు తెలిపాడు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్ల గ్రామంలో తన తండ్రి 17 గుంటల భూమిని కొనుగోలు చేశాడని, 10 గుంటలు రికార్డుకు రాగా ఏడు గుంటలు రికార్డుకు రాక పోవడంతో రెవెన్యూ అధికారులను, ఆదిభట్లకి చెందిన ఇమిడి బాలకృష్ణ సంప్రదించాడు. ఏడు గుంటలు ఆన్ లైన్ లో చేర్చడానికి 12 లక్షలు ఆర్ఐ కృష్ణ డిమాండ్ చేశాడు. నేను అంత సమకూర్చలేనని తెలపడంతో, అతను నేను ఒక్కని మాత్రమే కాదు ఆర్డీవో, ఎంఆర్ఓ, డిప్యూటి ఎంఆర్వోలకు, మిగితా అధికారులకు ఇవ్వాల్సి వస్తుందని ఆర్ఐ కృష్ణ తెలిపాడని బాధితుడు ఇమ్మిడి బాలకృష్ణ తెలియజేసాడు.

# కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లాలో కల్తీ విత్తనాలు, ఎరువులు, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి విత్తన టాస్క్ ఫోర్స్ సమావేశం సంబంధిత సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులు, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్స్ మరియు పోలీస్ డిపార్ట్ మెంట్ నుంచి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...కల్తీ విత్తనాలు అరికట్టడానికి జిల్లా స్థాయిలో రెండు టాస్క్ ఫోర్స్ టీములు, ఇంటర్ డివిజనల్ స్క్వాడ్ లు మరియు మండల స్థాయిలో మండల వ్యవసాయాధికారులు మరియు పోలీసు అధికారులతో టీములు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల గ్రామ స్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు, జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెంబర్, 9398304336 లో సంప్రదించాలని ఆయన కోరారు, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి.:

- లైసెన్స్ గల డీలర్ల వద్ద నుంచి కొనుగోలు చేయండి
- బిల్లు తీసుకోవడం తప్పనిసరి, కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి బిల్లుపై డీలర్ మరియు రైతుల సంతకాలు ఉండాలి.
- బిల్లును పంటకాలం పూర్తయ్యేంతవరకు భద్రపరచుకోండి అవసరమైనప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుంది.
- నాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోండి స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడినిచ్చే విత్తనాలను మాత్రమే ఎంచుకోండి.
- HT (Herbicide Tolerant) పత్తి / (బీట్ III) పత్తి విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండండి, గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీటీ విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వండి ఇది భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ విక్రయమే కాకుండా "నుగోలు చేసిన రైతులు కూడా చట్టపరంగా బాధ్యత వహించాల్సి వస్తుంది.
- విత్తనాలు అమ్మినా, లైసెన్స్ లేకుండా విత్తనాల వ్యాపారం చేసినా HT పత్తి (బీటీ III) విత్తనాలు అమ్మినా ఈ క్రింద తెలుపబడిన నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రాచకొండ, సైబరాబాద్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు సంజయ్ కుమార్, రాజమౌళీ, సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### జిల్లా మేనేజర్ రాజ్ కుమార్

**వరంగల్ మహా;** మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేయకూడదని జిల్లా మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్, ఖిలావరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు పారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్ ను స్థానిక తహాశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.



# మట్టి కుప్పల తొలగింపు పై కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

- ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్
- 28, 29 డివిజన్ల లో క్షేత్రస్థాయిలో పర్యటించిన మేయర్
- శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ విభాగాలు సమన్వయం తో పని చేయాలి

**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని పోతన రోడ్డు ప్రాంతంలో స్మార్ట్ సిటీ పనులు చేపట్టిన రోడ్డు మీద మట్టి కుప్పలను తొలగించకుండ నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై నగర మేయర్ గుండు సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని పోతన రోడ్ తో పాటు 28 వ డివిజన్ లోని సుశీల్ గార్డెన్ జంక్షన్ నుండి రామన్నపేట,బీట్ బజార్ నుండి 12 మోరీలు ,రఘునాథ కాలనీ డ్రైన్ బట్టల బజార్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక వైపున గల డ్రైన్ లు తదితర ప్రాంతాల్లో ఇంజనీరింగ్ శానిటేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థవంతం గా చేపట్టుటకు మేయర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పోతన నగర్ ప్రాంతంలో నిర్మాణ పనులను చేపట్టి మట్టికుప్పలను అలాగే వదిలి వేయడం వల్ల భారీ వర్షాలు కురిసే క్రమంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున అట్టి కుప్పలను వెంటనే తొలగించేలా చూడాలని భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చారి చేసిన నేపథ్యంలో శానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ డి ఆర్ ఎఫ్ విభాగాలు సమన్వయం తో పని చేసి ముంపు నివారణను ఎదుర్కోవడానికి సంసిద్ధం గా ఉండాలని దుకాణదారులు డ్రైన్ లలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా నియంత్రించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రేతలకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగించడంతో పాటు ఉల్లంఘిస్తున్న వారిపై పెనాల్టీలు విధించాలని డివిజన్ లో ఇప్పటికే సుమారు 80% డిసిల్టింగ్ పూర్తి అయినందున మిగితా ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలని ప్రధాన నాలాల్లో మూడు రోజుల్లోగా పూడిక తీత పూర్తి చేయాలని ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఇందుకోసం ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ రవి కుమార్ టి పి ఎస్ లు యెర్షాద్ శ్రీకాంత్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ మొజామిల్ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ పాల్గొన్నారు.

# ధాన్యం కోనుగోలు కేంద్రాల పరిశీలిన

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** రైతులు అధైర్యపడవద్దు అని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని ఖానాపూర్, పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పర్వతగిరి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల పండించిన వరి ధాన్యం పట్ల తడవకుండా తీసుకొంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించి, సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని కలెక్టర్ సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. మాయచ్చర్ వచ్చిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపినందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, , హార్టికల్చర్, తదితర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు. ధాన్యం తరలింపు పై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు. అలాగే తడిసీన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి రైస్ మిల్లర్లకు తరలించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు పటిష్ట కార్యాచరణ అమలు

### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క...

### రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం



**కరీంనగర్,మహా:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ధి పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సిఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్ధిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. *ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. కరీంనగర్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ కిరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇదేచ్ఛగా ప్రభుత్వ భూములలో రెడీమిక్స్ ప్లాంట్లు



**రాజేంద్రనగర్, మహా :** ఇదేచ్ఛగా ప్రభుత్వ భూములలో రెడీమిక్స్ ప్లాంట్లు, గుట్టు చప్పుడుకాకుండా నడుస్తున్నవైనం. పట్టించుకోని పొల్యూషన్ రెవెన్యూ అధికారులు. రెడీమిక్స్ ప్లాంట్లతో తెల్లటి డస్ట్ పౌడర్ బయటకు రావడంతో శ్వాసకు సంబంధించిన రోగాలతో కోత్వాల్ గూడ ప్రజలు అనారోగ్యాల బారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు. పొల్యూషన్ బోర్డ్ ఆదేశాలతో గత నెలలో రెవెన్యూ అధికారులు రెడీమిక్స్ ప్లాంట్లు ను సీజ్ చేశారు. పొల్యూషన్ రెవెన్యూ అధికారుల సీజ్ చేసిన బరితెగించి మళ్లీ తెరిచి రెడీమిక్స్ ప్లాంట్ ను యధావిధిగా నడిపిస్తున్నారు. శంషాబాద్ రెవెన్యూ పరిధిలోని కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ప్రభుత్వ భూములలో ఎలాంటి అనుమతులు లేకున్నా రెడ్మీ మిక్స్ ప్లాంట్లను నడిపిస్తున్నారు. పొల్యూషన్ బోర్డు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా రెడీమిక్స్ ప్లాంట్లను మూసివేసి సంబంధిత కరెంటు కనెక్షన్ తొలగించారు. పొల్యూషన్ రెవెన్యూ అధికారులను ఖాతరు చేయకుండా సీజైన రెడీమిక్స్ ప్లాంట్ ను యధావిధిగా కొనసాగిస్తున్నారు. సీజైన ప్లాంట్ లు యదేచ్ఛగా ఎవరి అండదండలతో నడుస్తున్నాయి అని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ భూములలో ఎక్కడి నుంచే రెడ్మీక్స్ ప్లాంట్ ను ఇక్కడికి తరలించారు. కోత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలో పుట్టగొడుగుల ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. కాలుష్యంతో కూడిన రెడ్మీ మిక్స్ ప్లాంట్లతో స్థానిక ప్రజలు శ్వాస సంబంధించిన వ్యాధులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఫిర్యాదులు చేసి రోజులు గడుస్తున్న సీజైనా ప్లాంట్లు ఏదేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. కాలుష్యానికి కారణమైన రెడీమిక్స్ ప్లాంట్లను ఇక్కడి నుంచి తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత



**బాలాపూర్ మహా:** మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం డిజి తాండ పరిధిలోని రైతు డాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడటం, 20పైగా గాయలపాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు డిజి తాండకి వెళ్లి డాక్య నాయక్ జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ రైతు కీ చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. డాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా దైర్యం గా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్ తో ఫోన్ లో మాట్లాడుతూ...డాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని వారి ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా 5 లక్షల ఎక్స్గ్రెషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది... ఆ తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శి తో ఫోన్ లో మాట్లాడుతూ GHMC నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి గ్రామ శివారులలో వదులుతుంటే మీ సిబ్బంది మీరు నిద్రపోతున్నారా అని ప్రశ్నించడం జరిగింది. ఈ రోజు కుక్కల దాడి లో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగింది.వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 50 మూగజీవలు మృతి

### బాధితుడికి కేఎల్ఆర్ ఆపన్నహస్తం

**బాలాపూర్ మహా:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, పిడుగుపాటుకు 50 గొర్రెలు మేకలు చనిపోయాయి. మహేశ్వరం మండలం Dj తండాలో 50 మూగజీవాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి KLR ట్రస్టు ద్వారా రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. భారీ వర్షాలకు పంటలు నష్టపోవడమే కాకుండా మూగజీవలు సైతం అనారోగ్యం పాలవుతున్నాయని దేప భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిడుగుపాటు, వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు మేకలు మృత్యువాత పడటం రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని బాధ్యత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.

# ఇది యుద్ధం కాదు ఆపరేషన్

### బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్

**షాద్ నగర్ లో తిరంగా ర్యాలీ ఘనంగా విజయవంతం...**

**కబర్థార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా అని నినాదాలతో హోరెత్తిన ర్యాలీ..**

**పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రజలు...**

**షాద్ నగర్, మహా:** షాద్ నగర్ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు షాద్ నగర్ నియోజక వర్గంలోని ఆయా సంఘాలు, బీసీసేన, టీచర్స్ అసోసియేషన్, న్యాయవాదుల అసోసియేషన్, మానవహక్కుల సంఘం, బిజెపి, కాంగ్రెస్, తెరాస విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ తదితర సంఘాలు హాజరై పెద్దయెత్తున షాద్ నగర్ చౌరస్తా నుండి ఛత్రపతి విగ్రహ దగ్గర నుండి తిరిగి కాలేజ్ రోడ్ నుండి మళ్లీ చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా కబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ రావటం జరిగింది. చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికపై బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి విశ్వహిందూ పరిషత్ బండారి రమేష్ డాక్టర్ యూనియన్ నాగవర్ధన్ రిటైర్డ్ ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి హరి భూషణ్ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షులు శేఖరప్ప వరలక్ష్మి జయ స్వాతంత్ర్య సమర యోధులు నాగిళ్ల గోపాల్ ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది భారత సైనికులు చేసింది యుద్ధం కాదు ఆపరేషన్ అన్న విషయం గుర్తుపెట్టుకోవాలిలని ఆపరేషన్ అంటే దెబ్బ తగిలిన చోటనే ట్రీట్మెంట్ ఇవ్వటం అందుకే ఆపరేషన్ సింధూర్ తో మన భారతీయులను చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపి భారతసైనికులు విజయం సాధించారని వారు అన్నారు. ఆపరేషన్ సింధూర్ ని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ మహిళల చేతిలో పెట్టి పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రాణాలను తియ్యటానికి మా దేశ ఆడవాళ్ళ శక్తి చాలు అని నిరూపించాడు అదే కాకుండా హిందూ ముస్లిం బేధాలు లేవు మాకు అని నిరూపించాడు.






# ఐటీ రిటర్నుల గడువు పెంపు

## సెప్టెంబర్ 15 వరకు పెంచిన సీబీడీటీ

**న్యూఢిల్లీ :** ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ శుభవార్తను అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీ చెల్లింపులు గడువును సెప్టెంబర్ 15 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో అసెస్‌మెంట్ ఏడాది (ఏవై) 2025-26కిగాను జూలై 31 వరకు ఉన్న గడువును మరో నెలన్నర పెంచినట్టు అయింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐటీఆర్‌లో మార్పులు చోటు చేసుకోవడం, యుటిలిటీ వ్యవస్థ అమలుకు అవసరమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న సీబీడీటీ ఐటీ గడువును పొడిగించింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి ఐటీ శాఖ నిరంతరంగా కృషి చేస్తున్నదని, దీంట్లోభాగంగానే ఐటీ ఫామ్‌లో పలు మార్పులు చేసింది. ఈ నోటిఫై చేసిన ఐటీ ఫామ్‌తో చెల్లింపుదారులు సులభతరంగా, పారదర్శకతను పెంచడం, ఖచ్చితమైన సమాచారం అందించాలనే ఉద్దేశంతో సీబీడీటీ పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం కావడమే ఇందుకు కారణమని తెలిపింది. '2025-26 మదింపు సంవత్సరానికిగాను నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అప్‌డేట్ చేయడానికి సమయం పట్టింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి అవాంతరాలు లేకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం ఈ గడువును పెంచినట్టు ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొంది.

## రూ.50 లక్షలలోపు ఆదాయం

రూ.50 లక్షల లోపు ఆదాయం కలిగిన వ్యక్తిగత, హెచ్‌యూఎఫ్‌లు ఫామ్1, 4తో ఐటీ రిటర్నులు దాఖలు చేయాల్సివుంటుంది. ప్రస్తుతం ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలు పొందిన సంస్థలు అటువంటి ఆదాయాన్ని ఐటీఆర్ 1, 4 ఫామ్‌లో చూపించుకోవచ్చును. గతంలో వీరు ఐటీఆర్2ను దాఖలు చేయాల్సివుండేది. దీంతోపాటు 80సీ, 80జీజీ, ఇతర సెక్షన్ల కింద డిడక్షన్ క్లెయింకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పలు మార్పులు చేసింది. సాధారణంగా, ఐటీఆర్ ఫామ్‌లను ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నోటిఫై చేస్తుండగా, ఈసారి మాత్రం నూతన ఆదాయ పన్ను చట్టం ప్రవేశపెట్టడంతో ఆలస్యమైందని, దీంతో ఐటీ ఫామ్‌లలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని సీబీడీటీ వర్గాలు పేర్కొన్నాయి.



# భారీగా తగ్గిన పుత్తడి

**న్యూఢిల్లీ :** గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు భారీగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా దిగొచ్చాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.98,500గా నమోదైంది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.98 వేలుగా నమోదైంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.1,370 తగ్గి రూ.99 వేలుగా నమోదైంది. ఔన్స్ గోల్డ్ ధర 45 డాలర్లు కరిగిపోయి 3,296.92 డాలర్లుగా నమోదైంది.

# జియో ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరణ.. ఇవీ ప్రత్యేకతలు..!




దేశంలో పట్టణ రవాణా వ్యవస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దాంతో ఎలక్ట్రిక్ వాహనాలు (EVs) కూడా అంతే వేగంతో రోడ్లపైకి వస్తున్నాయి. ప్రతిరోజూ అనేక EV బ్రాండ్లు తమ వాహనాలకు వివిధ నూతన సాంకేతిక హంగులను అద్దుతూ మార్కెట్లలోకి విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా 'జియో ఎలక్ట్రిక్ స్కూటర్ 2025' ఆవిష్కరణ జరిగింది. ఈ ఎలక్ట్రిక్ వెహికిల్ ప్రత్యేకతలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పట్టణాల్లో రోజువారీగా తక్కువ దూరాలకు వినియోగించడానికి, దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఉపయోగించడానికి ఈ ఈవీని ప్రత్యేకంగా రూపొందించారు. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా సింపుల్‌గా ఉండేలా, మధ్యతరగతి ప్రజలకు అనువుగా ఈ స్కూటర్‌ను డిజైన్ చేశారు. ఈ స్కూటర్‌లో బ్యాగులు, ఇతర లగేజీని పెట్టుకోవడానికి అనువుగా రూపొందించిన విశాలమైన ఫ్లాట్ ఫుట్ బోర్డ్ ఉంది. దూర ప్రయాణాలు చేసినప్పుడు వాహనాన్ని నడుపుతున్న వ్యక్తికి, వెనుక కూర్చున్న వ్యక్తికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ ఈస్కూటర్ కుషన్డ్ సీటును రూపొందించారు. దేశంలోని గుంతల రోడ్లపై కూడా సునాయాసంగా పరుగు తీసేలా దీనికి 12అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. ఈ స్కూటర్ 4kW హబ్ మోటారుతో పని చేస్తుంది. ఇది 110 Nm తక్షణ టార్క్‌ను అందించగలదు. సిటీ ట్రాఫిక్‌లో సహజంగా అనిపించేలా ఈ స్కూటర్ రూపకల్పన జరిగింది. ఈ జియో ఈ స్కూటర్ మూడు రైడ్ మోడ్‌లతో వచ్చింది. అందులో మొదటిది ఎకో మోడ్, రెండోది సిటీ మోడ్, మూడోది స్పోర్ట్ మోడ్. ఎకో మోడ్ వాహనంలోని బ్యాటరీ లైఫ్ ఎక్కువగా ఉంటుంది. సిటీ మోడ్ వాహనం నగరంలో రోజువారీ ప్రయాణాలకు అనువైనది. ఇక స్పోర్ట్ మోడ్ వాహనం అధిక వేగంతో హైవేలపై పరుగులు తీసేందుకు అనువైనది. దీనిలోని పునరుత్పాదక బ్రేకింగ్ సిస్టమ్ బ్యాటరీకి శక్తిని తిరిగి అందిస్తుంది. ఈ వాహనంలో 3.2 kWh లిథియంఅయాన్ బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒక్కసారి చార్జిచేస్తే దాదాపుగా 80 నుంచి 100 కి.మీ వరకు వెళ్తుంది. దీనిలోని హైబ్రిడ్ ఛార్జింగ్ మోడల్ ఇంట్లో చార్జింగ్ పెట్టుకోవడానికి, లేదంటే ప్రత్యేక చార్జింగ్ స్టేషన్లలో బ్యాటరీలను మార్చుకోవడానికి అనువుగా ఉంటుంది. బ్యాటరీ దుమ్ముకు, నీళ్లకు ప్రభావితం కాకుండా ఈ స్కూటర్‌ను డిజైన్ చేశారు. పెట్రోల్ మోడళ్ల కంటే ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ నిర్వహణ ఖర్చు ఐదు రెట్లు చౌకగా ఉంటుంది. ఆయిల్ ఛేంజ్, స్పార్క్ ప్లగ్ భర్తీ లాంటి ఖర్చులు ఉండవు. దీన్ని రోజువారీ ప్రయాణాలు చేసేవారికి, టెక్నాలజీపై అవగాహన ఉన్న కస్టమర్లకు, విద్యార్థులకు, ఇప్పటికే ఒక వాహనం ఉండి రెండో వాహనం కొనుగోలు కోసం చూస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని దీన్ని రూపొందించారు. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.70 వేల నుంచి 80 వేల మధ్య ఉండవచ్చని అంచనా. అయితే ఇది హైస్పీడ్‌లో వెళ్లాలనుకునే రైడర్‌లకు, ఒకసారి ఛార్జింగ్‌తో 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాలనుకునే వారికి అనువైనది కాదని చెప్పవచ్చు.



# టీసీఎస్ సీఈవో కే శ్రీనివాసన్ ఏడాది జీతం 26.52 కోట్లు

ముంబై: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సీఈవో(TCS CEO) కే శ్రీనివాసన్ ఈ యేడాది జీతం కింద 26.52 కోట్లు ఆర్జించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వార్షిక ఆదాయం 4.6 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2025 మార్చి వార్షిక ఏడాది వరకు 26.52 కోట్లు జీతం పొందినట్లు కంపెనీ తన వార్షిక నివేదికలో పేర్కొన్నది. గత ఏడాది 25.35 కోట్లు ఆర్జించారు. గత ఏడాది నెల జీతం 1.27 కోట్లు ఉండగా, తాజాగా ఆ జీతాన్ని 1.39 కోట్లకు పెంచారు. బెనిఫిట్స్, అలవెన్స్ రూపంలో 2.12 కోట్లు శ్రీనివాసన్ ఆర్జించారు. కమీషన్ రూపంలో 23 కోట్లు వచ్చినట్లు కంపెనీ తెలిపింది. టీసీఎస్ కంపెనీ గత ఏడాది ఉద్యోగుల జీతాలను పెంచింది. 4.5 శాతం నుంచి 7 శాతానికి పెంపు జరిగింది. టాప్ పర్ఫార్మర్లకు డబుల్ డిజిట్ సంఖ్యలో జీతాన్ని పెంచేవారు. ఇతర దేశాల్లో పనిచేస్తున్న టీసీఎస్ ఉద్యోగులకు 1.5 శాతం నుంచి 6 శాతం వరకు హైక్ ఇచ్చారు.




# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# గుడ్ న్యూస్ చెప్పిన ఫిలిప్పీన్స్.. భారతీయులకు వీసా ఫ్రీ ఎంట్రీ

స్వదేశంలో తిరగడానికైతే ఏ ఆటంకాలూ ఉండవు. అదే విదేశాలు చుట్టేయాలంటే మాత్రం భారత పాస్‌పోర్ట్‌తోపాటు సంబంధిత దేశాల వీసా ఉండాల్సిందే. ఇందుకు ఎన్నో దరఖాస్తులు, ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. అందుకే, చాలామంది విదేశాలకు వెళ్లాలంటే జంకుతారు. ఆ కోరిక ఉన్నా.. ఈ తతంగాలన్నీ పూర్తి చేయలేక వెనక్కి తగ్గుతుంటారు. అయితే, వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా మా దేశానికి రండని కొన్ని దేశాలు ఆహ్వానం పలుకుతున్నాయి. ఇండియాకు పొరుగున ఉన్న నేపాల్, భూటాన్, శ్రీలంక, మాల్దీవులకు వెళ్లేందుకు వీసాతో పని లేదు. భారతీయులకు ప్రత్యేకంగా ఈ దేశాల్లో నిబంధనలేమీ ఉండవు. కొన్ని దేశాలు వీసాకు సంబంధించిన కొన్ని నిబంధనల్లో తాత్కాలిక వెసులుబాటును కల్పించాయి. మరికొన్ని దేశాలు గడువులు విధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా భారతీయ పర్యాటకులకు ఆగ్నేయ ఆసియా దేశం ఫిలిప్పీన్స్ (Philippines) శుభవార్త చెప్పింది. వీసాలేకుండానే తమ దేశంలోకి భారతీయులు ప్రవేశించవచ్చని తెలిపింది. ఇందుకోసం రెండు రకాల స్వల్పకాలిక వీసా రహిత ప్రవేశ సౌకర్యాలను కల్పిస్తోంది. అయితే, వీటికి వేర్వేరు అర్హతా ప్రమాణాలున్నాయి.



**14 రోజుల వీసా రహిత ఎంట్రీ:**

ఈ కేటగిరీ కింద, భారతీయ పౌరులు కేవలం పర్యాటక ప్రయోజనాల కోసం ఎటువంటి వీసా లేకుండా ఫిలిప్పీన్స్‌లో 14 రోజుల వరకు బస చేయవచ్చు. అయితే, ఈ వీసా రహిత ప్రవేశాన్ని పొడిగించుకోవడానికి వీలుండదు. అంతేకాదు, దీనిని వేరే రకం వీసాగా మార్చుకోవడానికి కూడా అవకాశం ఉండదు. ప్రయాణ ఉద్దేశం పూర్తిగా పర్యాటకానికి మాత్రమే పరిమితం అయి ఉండాలి. ప్రయాణ సమయానికి పాస్‌పోర్ట్ కనీసం 6 నెలలు చెల్లుబాటు అయ్యేలా ఉండాలి. హోటల్ బుకింగ్‌లు లేదా వసతి నిర్ధారణ పత్రాలు ఉండాలి. పర్యటన ఖర్చులు భరించగలిగే సామర్థ్యం ఉందని కొన్ని రుజువులు చూపించాల్సి ఉంటుంది (ఉదా.. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఉద్యోగ ధ్రువీకరణపత్రాలు వంటివి). రిటర్న్ లేదా తదుపరి ప్రయాణ టికెట్ ఉండాలి. గతంలో ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ రికార్డుల్లో ఎటువంటి ప్రతికూల చరిత్ర ఉండకూడదు.

**30 రోజుల వీసా రహిత ఎంట్రీ**

నెల రోజుల విధానం ద్వారా అక్కడకు వెళ్లే భారతీయులు 30 రోజుల పాటు వీసా లేకుండా ఫిలిప్పీన్స్‌లో ఉండే అవకాశం పొందుతారు. అయితే ఇది కేవలం ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా, కెనడా, సింగపూర్, యూకే వంటి కొన్ని ప్రధాన దేశాల వీసా లేదా శాశ్వత నివాస అనుమతులు కలిగి ఉన్న భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది. ఈవీసా విధానం ప్రకారం.. దరఖాస్తుదారులు evisa.gov.ph వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అవ్వాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ కోసం.. చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ (కనీసం ఆరు నెలల వ్యాలిడిటీతో), ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, వసతికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు (హోటల్ బుకింగ్స్ వంటివి), తిరుగు ప్రయాణ లేదా తదుపరి ప్రయాణ టికెట్, పర్యటన సమయంలో ఖర్చులకు సరిపడే ఆర్థిక ఆధారాలు (బ్యాంక్ స్టేట్‌మెంట్స్, ఉద్యోగ ధ్రువీకరణ పత్రాలు వంటివి) ఉండాలి. ఈ వివరాలతో దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో సమాచారం నింపి సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది.



# అమెరికాలో కొవిడ్‌తో వారానికి 350 మంది మృతి!

## అగ్రరాజ్యంలో కరోనా విజృంభణ.. మరణాలు పెరుగొచ్చని అంచనా

## ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కారణంగానే అధిక కేసులు

**వాషింగ్టన్ :** అమెరికాలో కొవిడ్-19 వైరస్ విజృంభిస్తున్నది. వందల్లో మరణాలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు వంటి హైరిస్క్ గ్రూప్ వారికి కరోనా ప్రాణ సంకటంగా మారిందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో గత నెల రోజుల్లో సగటున వారానికి 350 వరకు కరోనా మరణాలు నమోదైనట్టు సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) గణాంకాలు చెప్తున్నాయి. ఇవి మరింత పెరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో నమోదవుతున్న కేసుల్లో అత్యధికం ఎన్‌బీ.1.8.1 వేరియంట్‌వే అని సీడీసీ తెలిపింది. చైనాలో మళ్లీ కొవిడ్ కేసులు పెరగడానికి, ఇతర ఆసియా దేశాల్లో కేసులు నమోదు కావడానికి ఈ వేరియంటే కారణం. కొత్త వేరియంట్ కేసులు అమెరికాలోని వాషింగ్టన్, కాలిఫోర్నియా, న్యూయార్క్ సిటీ, వర్జీనియా తదితర రాష్ట్రాల్లో రోజూ నమోదవుతున్నాయని అధికారులు చెప్తున్నారు. ఆయా రాష్ట్రాల్లోని విమానాశ్రయాల్లో విదేశీ పర్యాటకులకు పరీక్షలు నిర్వహించగా ఎన్‌బీ.1.8.1 వేరియంట్ బాధితులను గుర్తిస్తున్నట్టు తెలిపారు. చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్ తదితర దేశాల ప్రయాణికుల్లో ఈ వైరస్‌ను గుర్తిస్తున్నామన్నారు. ఒహియో, హవాయి తదితర రాష్ట్రాల్లో స్థానికుల్లోనూ ఈ వైరస్ సోకిందన్నారు. ఈ పరిణామాలపై డ్యూక్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ టోనీ మూడీ స్పందిస్తూ.. 'ఈ స్థాయిలో మరణాలు నమోదవుతున్నాయంటే వైరస్ మన చుట్టూ వ్యాపించి ఉన్నదని అర్థం. సమీప భవిష్యత్తులో కేసులు మరింత పెరిగే అవకాశం ఉన్నది' అని పేర్కొన్నారు. అమెరికాలో వ్యాక్సినేషన్ తక్కువగా నమోదవడం, ప్రజల్లో రోగనిరోధక శక్తి క్షీణించడం, సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వంటి కారణాల వల్లే కొవిడ్ విజృంభిస్తున్నదని స్పష్టం చేశారు.

### బూస్టర్ డోస్ తీసుకోవాలా?

**న్యూఢిల్లీ:** దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం నాటికి దేశవ్యాప్తంగా 1,010 కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ సాధారణ నివారణ చర్యలు పాటిస్తే చాలని స్పష్టం చేస్తున్నారు. ప్రధానంగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నప్పటికీ గత వేవ్‌లతో పోలిస్తే ప్రస్తుతం ఈ ఇన్ఫెక్షన్ సోకినవారి సంఖ్య చాలా తక్కువేనని తెలిపారు. కొవిడ్ బారిన పడినవారిలో వ్యాధి తీవ్రత చాలా తక్కువగా ఉండటంతో అత్యధిక రోగులకు ఓపీడీ (ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్)లోనే సేవలందించి పంపించేస్తున్నామని, కేవలం కొద్ది మందికి మాత్రమే హాస్పిటల్‌లో చేరాల్సిన అవసరం ఏర్పడుతున్నదని వైద్యులు చెప్తున్నారు. ఎవరికైనా దగ్గు, గొంతు నొప్పి లేదా ఫ్లూ లాంటి లక్షణాలుంటే ఇండ్లకే పరిమితమై వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఏ రోగికైనా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నదని భావించి వైద్యుడు సూచిస్తే తప్ప మిగతావారు బూస్టర్ డోస్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు.

# ఇరాన్‌లో ముగ్గురు భారతీయులు అదృశ్యం..

## రూ.కోటి డిమాండ్ చేసిన కిడ్నాపర్లు




ఇరాన్ లో ముగ్గురు భారతీయులు అదృశ్యమయ్యారు. ఈ విషయాన్ని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ధ్రువీకరించింది. అదృశ్యమైన ముగ్గురి జాడ కోసం గాలింపు చేపడుతున్నట్లు పేర్కొంది. తప్పిపోయిన వారిని పంజాబ్ లోని సంగ్రూర్‌కు చెందిన హుషన్‌ప్రీత్ సింగ్, ఎస్‌బీఎస్ నగర్‌కు చెందిన జస్పాల్ సింగ్, హోషియాపూర్‌కు చెందిన అమృత్‌పాల్ సింగ్‌గా గుర్తించారు. మే 1న టెహ్రాన్ లో ల్యాండ్ అయిన కొద్దిసేపటికే వీరు అదృశ్యమైనట్లు ఎంబసీ తెలిపింది. ముగ్గురు యువకుల కుటుంబ సభ్యులతో టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు పంజాబ్‌లోని ఓ ఏజెంట్ ముగ్గురు యువకులను దుబాయ్‌ఇరాన్ మార్గం ద్వారా ఆస్ట్రేలియాకు పంపుతానని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇరాన్‌లో బస కల్పిస్తామని హామీ ఇచ్చి.. అక్కడ దిగగానే కిడ్నాప్ చేసినట్లు ఆరోపించారు. కిడ్నాపర్లు రూ.కోటి డిమాండ్ చేసినట్లు కూడా కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాదు, యువకుల్ని తాళ్లతో కట్టేసి చేతుల నుంచి రక్తం కారుతున్న వీడియోని కూడా పంపినట్లు తెలిపారు. అడిగిన డబ్బు పంపకపోతే వారిని చంపేస్తామని కిడ్నాపర్లు బెదిరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరోవైపు ఆ ముగ్గురిని విదేశాలకు పంపిన ఏజెంట్ హోషియాపూర్‌లో కనిపించకుండా పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# స్పేస్‌ఎక్స్ ప్రయోగం మళ్లీ విఫలం.. అదుపు తప్పి కూలిన స్టార్‌షిప్

**టెక్సాస్:** బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ కంపెనీ రాకెట్ విఫలమైంది. మంగళవారం జరిగిన తొమ్మిదవ స్టార్‌షిప్ ప్రయోగం వికటించింది. బూస్టర్ పేలడంతో.. రాకెట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో అనుకున్న రీతిలో ప్రయోగం పూర్తి కాలేదు. పేలుడు వల్ల రాకెట్‌లో ఇంధనం లీకైంది. ఆ సమయంలో రాకెట్ గింగిరాలు తిరిగింది. దీంతో అది అదుపు తప్పింది. రాకెట్‌కు చెందిన వెహికిల్ భూ వాతావరణంలోకి తిరిగి వస్తున్ నసమయంలో.. తమ బృందం ఆ వెహికిల్‌తో ఆల్టిట్యూడ్ కంట్రోల్ చేయలేకపోయినట్లు స్పేస్ ఎక్స్ సంస్థ తెలిపింది. మార్చి నెలలో జరిగిన 8వ స్టార్‌షిప్ ప్రయోగం కూడా విఫలమైన విషయం తెలిసిందే. టెక్సాస్ నుంచి గాలిలోకి ఎగిరిన తర్వాత కాసేపటికే అది పేలింది. దాంతో అప్పుడు అనేక అమెరికా విమానాలను గ్రౌండ్ చేయాల్సి వచ్చింది. అంతరిక్ష వ్యర్థాల పట్ల వార్నింగ్ కూడా ఇచ్చారు. గత ప్రయోగంతో పోలిస్తే ఈ సారి రెండు దశలు అధికంగానే రాకెట్ దూసుకెళ్లింది. గల్ఫ్ ఆఫ్ టెక్సాస్ సమీపంలో ఉన్న బ్రౌన్స్‌విల్లే నుంచి ప్రయోగం జరిగింది. మంగళవారం రాత్రి 7.36 నిమిషాలకు ప్రయోగాన్ని చేపట్టారు. స్టార్‌షిప్ వెస్సల్‌ను సూపర్ హెవీ రాకెట్ బూస్టర్ ద్వారా నింగిలోకి పంపారు.






# గుణశేఖర్ యుఫోరియాలో స్టార్ డైరెక్టర్ గౌతమ్ మీనన్

టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కాంపౌండ్ నుంచి సోషల్ డ్రామా ప్రాజెక్ట్ యుఫోరియా. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ తెరకెక్కిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే షార్ట్ టైటిల్ వీడియోను విడుదల చేశారని తెలిసిందే. డ్రగ్స్ తీసుకున్న యువతి ఆ మత్తులో మెట్రో ట్రైన్‌లోకి వచ్చి..తనేం చేస్తుందో తెలియని స్థితిలోకి వెళ్లిపోయిన విజువల్స్‌తో కట్ చేసిన గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఆసక్తికర అప్‌డేట్‌ను అందరితో షేర్ చేసకుంది గుణ శేఖర్ అండ్ టీం. ఈ మూవీలో పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గౌతమ్ వాసు దేవ్ మీనన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ పోషిస్తున్న జయదేవ్ నాయర్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు. జయదేవ్ పాత్ర ఎలా ఉండబోతుందో చెప్పనప్పటికీ.. సినిమాలో ఈ పాత్ర చాలా కీలకంగా ఉండబోతున్నట్టు పోస్టర్ హింట్ ఇచ్చేస్తుంది.

యువత మత్తు పదార్థాల మోజులో పడటం ఎలాంటి పర్యావసానాలకు దారితీసిందనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు గుణ శేఖర్ ఇప్పటికే గ్లింప్స్ ద్వారా హింట్ ఇచ్చేశాడు. ఈ చిత్రంలో భూమికా చావ్లా కీలక పాత్రలో నటిస్తోంది. గుణశేఖర్ తన కెరీర్‌లో ఇప్పటివరకు టచ్ చేయని సరికొత్త కథాంశంతో సమకాలీన సామాజిక సమస్యలతో యూత్ ఫుల్ సోషల్ డ్రామాగా యుఫోరియా రాబోతుంది.

# మనసు చెప్పిందే వింటాను

## దీపికా పదుకొణె ఆసక్తికర వ్యాఖ్యలు

అగ్ర కథానాయిక దీపికా పదుకొణె, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగా తీయబోతున్న 'స్పిరిట్' చిత్రంలో కథానాయిగా దీపికను ముందుగా అనుకున్నారు. అయితే, అనూహ్యంగా ఆమెను తొలగించారు. ఆ తర్వాత తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ సందీప్ రెడ్డి వంగా పెట్టిన ఓ పోస్ట్ చర్చకు దారి తీస్తోంది. ఈ పోస్ట్ దీపికను ఉద్దేశించే అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఈ వివాదం వేళ దీపికా పదుకొణె తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న దీపిక.. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమిస్తూ తన నిర్ణయాలకు కట్టుబడి ఉండటం, దృఢంగా ముందుకు సాగడం గురించి మాట్లాడారు. 'జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయితీ ముఖ్యం అని భావిస్తా. నేను దానికే ప్రాధాన్యం ఇస్తాను. కష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు నా మనసు చెప్పిందే వింటాను. తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను' అని చెప్పకొచ్చారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.



### నిజస్వరూపం బయటపెట్టుకున్నావు


'స్పిరిట్'లో తొలుత దీపికా పదుకొణెను కథానాయికగా అనుకున్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి ఆమెకు సినిమా కథ మొత్తం చెప్పారట. అయితే షూటింగ్ టైమింగ్స్, రెమ్యునరేషన్ విషయాల్లో దీపికా చేసిన డిమాండ్స్ సందీప్‌రెడ్డికి కోపం తెప్పించాయట. తాను కేవలం 6 గంటలు మాత్రమే పనిచేస్తానని, 30కోట్ల పారితోషికంతో పాటు అదనంగా జీఎస్టీ చెల్లించాలని, తనతో పాటు 20 మంది సిబ్బంది జీతభత్యాలను నిర్మాతలే చెల్లించాలని, వారికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని దీపిక డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. అందుకే ఆమెను సినిమా నుంచి తప్పించారని టాక్. ఈ నేపథ్యంలో సందీప్‌రెడ్డి చేసిన తాజా ట్వీట్ సంచలనంగా మారింది. పరోక్షంగా దీపికను ఉద్దేశించే ఆయన ఈ ట్వీట్ చేశారంటున్నారు. 'అధికారికంగా ఒప్పందం చేసుకోకపోయినా.. కథ ఎవరికీ చెప్పొద్దనే నియమాన్ని పాటించాలి. నీపై నమ్మకంతో కథ మొత్తం చెప్పాను. కానీ నువ్వు కథను రివీల్ చేసి నీ నిజస్వరూపం ఏమిటో బయటపెట్టుకున్నావు. ఒక సినిమా కోసం కొన్నేళ్లు కష్టపడాలి. అది నీకు తెలియదు. అర్థం కాదు కూడా. అయినా భయపడేది లేదు. నువ్వు కథ మొత్తం చెప్పినా నాకేమి ఫరక్ పడదు' అంటూ సందీప్‌రెడ్డి వంగా ఫైర్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. ఓ బాలీవుడ్ వెబ్‌సైట్‌లో 'స్పిరిట్' తాలూకు కథ బయటికొచ్చింది. ఇంటిమేట్ సీన్స్ ఎక్కువగా ఉన్నాయని, అదొక 'ఏ' రేటెడ్ మూవీ అంటూ ఆ సైట్‌లో పేర్కొన్నారు. దీపికా వల్లే స్టోరీ రివీల్ అయిందని సందీప్ రెడ్డి భావించారని, అందుకే ఆగ్రహంగా ట్వీట్ చేశారని అంటున్నారు.

## ప్రాణాంతక లివర్ క్యాన్సర్ బారిన పడిన ప్రముఖ నటి..



ప్రముఖ టీవీ నటి దీపికా కాకర్ ప్రాణాంతక లివర్ క్యాన్సర్ బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆమే స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. అయినప్పటికీ నొప్పి తగ్గకపోగా పెరుగుతోంది. దీంతో స్కానింగ్ చేయించుకోగా క్యాన్సర్‌గా తేలింది. లివర్‌లో టెన్నిస్ బాల్ సైజులో టూమర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆ కణితి ప్రమాదకర దశలో ఉందని పేర్కొన్నారు. స్టేజ్ 2 దశలో ఉన్న క్యాన్సర్‌గా వైద్యులు నిర్ధరించారు. ఈ విషయాన్ని నటి ఇన్‌స్టా స్టోరీస్ ద్వారా అభిమానులతో షేర్ చేసుకున్నారు. 'గత కొన్ని వారాలుగా గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాం. నా కడుపు పైభాగంలో విపరీతమైన నొప్పి కారణంగా ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి వచ్చింది. వైద్య పరీక్షల్లో కాలేయంలో టెన్నిస్ బాల్ పరిమాణంలో కణితిని వైద్యులు గుర్తించారు. ఆ కణితి ప్రమాదకర దశలో ఉంది. స్టేజ్ 2 దశలో ఉన్న క్యాన్సర్ గా వైద్యులు నిర్ధరించారు. ఈ ప్రాణాంతక లివర్ క్యాన్సర్‌ను ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాను. దైవబలం, అభిమానుల ఆశీర్వాదాలు, ఆదరణతో ఈ ప్రమాదాన్ని విజయవంతంగా అధిగమిస్తాను' అని దీపికా కాకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు, అభిమానులు దీపిక కక్కర్ త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా గత నెల జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి నుంచి దీపిక కాకర్ ఫ్యామిలీ తృటిలో తప్పించుకున్న విషయం తెలిసిందే. దీపికా కాకర్ తన భర్త షోయబ్ ఇబ్రహీం గత నెల జమ్ముకశ్మీర్‌కు వెళ్లారు. అక్కడ బైసరాన్ వ్యాలీని కూడా సందర్శించారు. ఈ సందర్శన అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. వారు తమ వెకేషన్‌ను ముగించుకున్న కొన్ని గంటల్లోనే అక్కడ ఉగ్రదాడి జరిగింది. ఈ విషయాన్ని దీపికాషోయబ్ జంట సోషల్ మీడియా ద్వారా పంచుకున్న విషయం తెలిసిందే.


# రామ్ చరణ్, త్రివిక్రమ్.. తెరపైకి కొత్త కాంబో?



టాలీవుడ్‌లో మరో కొత్త కాంబో తెరపైకి రాబోతుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఈ క్రేజీ కాంబోలో సినిమా వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. త్రివిక్రమ్ చివరి చిత్రం 'గుంటూరు కారం' తర్వాత తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో సస్పెన్స్ కొనసాగింది. మొదట అల్లు అర్జున్‌తో సినిమా చేయాలనుకున్నప్పటికీ, బన్నీ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమాతో బిజీగా ఉండటంతో, త్రివిక్రమ్ ప్రాజెక్ట్ వాయిదా పడింది. ఈ గ్యాప్‌లో త్రివిక్రమ్ విక్టరీ వెంకటేష్ తో ఒక కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారని కూడా వార్తలు వచ్చాయి. ఇదిలా వుంటే తాజా సమాచారం ప్రకారం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు త్రివిక్రమ్ రామ్ చరణ్ కోసం ఒక కథను సిద్ధం చేశారని తెలుస్తోంది. ఈ కథను చరణ్‌కు వినిపించగా, ఆయన కూడా ఓకే చేశారని ప్రచారం జరుగుతోంది. అంతేకాదు, ఈ చిత్రానికి పవన్ కళ్యాణే నిర్మాతగా వ్యవహరించే అవకాశం ఉందని కూడా వార్తలు వస్తున్నాయి. రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా 2026లో విడుదలయ్యే అవకాశం ఉంది. 'పెద్ది' తర్వాత సుకుమార్ దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి చరణ్ కమిట్ అయ్యారు. అయితే, సుకుమార్ తన స్క్రిప్ట్ వర్క్‌కు ఎక్కువ సమయం తీసుకుంటున్నందున, ఈ గ్యాప్‌లో త్రివిక్రమ్ తో సినిమా చేయడానికి చరణ్ ఆసక్తి చూపిస్తున్నారని టాక్. త్రివిక్రమ్, రామ్ చరణ్ మధ్య త్వరలోనే ఒక అధికారిక సమావేశం జరగనుందని, ఈ ప్రాజెక్ట్ పై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాల సమాచారం. ఒకవేళ ఈ కాంబినేషన్ సెట్ అయితే, 2027 లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతుందా లేదా చూడాలి.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీ చరిత్ర ఇదీ..!



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా క్వాలిఫయర్ 1లో పోటీ పడే అవకాశాన్ని (ఇక్కడ గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది) కూడా దక్కించుకుంది. క్యాష్ రిచ్ లీగ్‌లో ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు చేరడం ఇది పదోసారి. ఇన్ని ప్రయత్నాల్లో ఆ జట్టు ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది. మూడు సందర్భాల్లో (2009, 2011, 2016) ఫైనల్ వరకు చేరినా రిక్తహస్తాలతో వెనుదిరిగింది. ఐపీఎల్ చరిత్రలో 15 ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ.. ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి, పదింట ఓడింది. ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీని అత్యంత దురదృష్టమైన జట్టు అని అంటారు. లీగ్ దశలో చెలరేగి ఆడే ఈ జట్టు నాకౌట్ మ్యాచ్‌లు వచ్చే సరికి ఢీలా పడిపోతుంది. గతమంతా ఇలాగే సాగింది. కానీ ఈ సారి పరిస్థితి కాస్త భిన్నంగా కనిపిస్తుంది. ఆర్సీబీ ఈ సీజన్‌లో చాలా కాన్ఫిడెంట్‌గా ఉంది. ఇందుకు నిన్న (మే 27) లక్నోతో జరిగిన మ్యాచే నిదర్శనం. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 228 పరుగుల భారీ లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లి వికెట్ సహా నాలుగు వికెట్లు కోల్పోయినా ఏ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా అబ్బురపడే విజయం సాధించింది. జితేశ్ శర్మ (33 బంతుల్లో 85 నాటౌట్; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరోచితమైన ఇన్నింగ్స్ ఆడి ఆర్సీబీని గెలిపించాడు. ఈ గెలుపుతో ఆర్సీబీ క్వాలిఫయర్ 1లో పోటీపడే అవకాశాన్ని దక్కించుకుంది. మే 29న జరిగే ఈ పోటీలో ఆర్సీబీ టేబుల్ టాపర్ పంజాబ్‌తో తలపడనుంది.

ఈ మ్యాచ్‌లో ఓడినా ఆర్సీబీకి మరో అవకాశం ఉంటుంది. జూన్ 1న జరిగే క్వాలిఫయర్ 2లో పోటీ పడే ఛాన్స్ ఉంటుంది. గుజరాత్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో విజేతతో ఆర్సీబీ క్వాలిఫయర్ 2లో తలపడుతుంది.

### ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీ ప్రస్థానం..


- 2009 ఫైనల్లో డెక్కన్ ఛార్జర్స్ చేతిలో 6 పరుగుల తేడాతో ఓటమి
- 2010 సెమీఫైనల్లో ముంబై ఇండియన్స్ చేతిలో 35 పరుగుల తేడాతో ఓటమి
- 2011 ఫైనల్లో సీఎస్‌కే చేతిలో 58 పరుగుల తేడాతో ఓటమి
- 2015 క్వాలిఫయర్ 2లో సీఎస్‌కే చేతిలో 3 వికెట్ల తేడాతో ఓటమి
- 2016 ఫైనల్లో సన్‌రైజర్స్ చేతిలో 8 పరుగుల తేడాతో ఓటమి
- 2020 ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓటమి
- 2021 ఎలిమినేటర్‌లో కేకేఆర్ చేతిలో 4 వికెట్ల తేడాతో ఓటమి
- 2022 క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓటమి
- 2024 ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 4 వికెట్ల తేడాతో ఓటమి
- 2025 క్వాలిఫయర్ 1లో పంజాబ్ ప్రత్యర్థి

# టీమిండియాతో టెస్టు సిరీస్..

## ఇంగ్లండ్‌కు ఊహించని షాక్

టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్ గాయం బారిన పడ్డాడు. జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో అట్కిన్సన్ తొడ కండరాలు పట్టేశాయి. అతడు గాయం నుంచి కోలుకోవడానికి రెండు వారాల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. అతడు ప్రస్తుతం ఇంగ్లండ్ క్రికెట్ వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అట్కిన్సన్ దూరమయ్యాడు. అతడు విండీస్‌తో టీ20లలో కూడా ఆడేది అనుమానమే. కాగా జూన్ 20న ప్రారంభమయ్యే భారత్‌ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమయానికైనా 27 ఏళ్ల గస్ అట్కిన్సన్ ఫిట్‌నెస్ సాధిస్తాడో లేదో వేచి చూడాలి. కాగా విండీస్‌తో వన్డేలకు ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ఇప్పటికే స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ సేవలను కోల్పోయింది. గాయం కారణంగా ఆర్చర్ విండీస్ టూర్‌కు దూరమయ్యాడు. అతడి స్థానాన్ని లూక్ వుడ్‌తో ఇంగ్లండ్ సెలక్టర్లు భర్తీ చేశారు. ఇక ఇంగ్లండ్‌విండీస్ మధ్య మూడు వన్డేల సిరీస్ గురువారం నుంచి ప్రారంభం కానుంది.

**ఇంగ్లండ్ వన్డే జట్టు:**
హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్, విల్ జాక్స్, జో రూట్, బెన్ డకెట్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్‌సన్, టామ్ బాంటన్, జేకబ్ బెథెల్, బ్రైడన్ కార్స్, టామ్ హార్ట్‌లే, సాకిబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఒవర్టన్, ఆదిల్ రషీద్, జేమీ స్మిత్.



**ఇంగ్లండ్ టీ20 జట్టు:**
హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జేకబ్ బెథెల్, టామ్ బాంటన్, జోస్ బట్లర్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, సాకిబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఒవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, ల్యూక్ వుడ్.

# సెంచరీ హీరో పంత్‌కు జరిమాన.. 30 లక్షల ఫైన్




లక్నో: లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు .. 30 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టుకు ఫైన్ వేశారు. అయితే లక్నో ప్లేయర్లకు కూడా 12 లక్షల జరిమానా విధించారు. దీంట్లో ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. ఈ సీజన్‌లో ప్రవర్తనా నియమావళిని మూడోసారి లక్నో జట్టు ఉల్లంఘించినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది. అందుకోసమే పంత్‌కు 30 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్పింది. లక్నో జట్టులోని మిగితా ఆటగాళ్లకు 12 లక్షలు లేదా 50 శాతం ఫీజులో కోత విధించనున్నారు. హై స్కోరింగ్ గేమ్‌లో ఆర్సీబీ జట్టు ఆరు వికెట్ల తేడాతో లక్నోపై విజయం సాధించింది. రిషబ్ పంత్ సెంచరీ చేసినా తమ జట్టుకు విక్టరీని అందించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అతను 61 బంతుల్లో 118 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆర్సీబీ ఈ గెలుపుతో క్వాలిఫయర్ 1కు వెళ్లింది. గురువారం చండీఘడ్‌లో ఆ జట్టు పంజాబ్ కింగ్స్‌తో ఆడనున్నది.

# హెచ్‌సీఏపై విజిలెన్స్ విచారణ పూర్తి

## ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాలు జరిగాయంటూ విచారణ చేపటిన విజిలెన్స్ అధికారులు.. ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలిసింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో విచారణ జరిపిన విజిలెన్స్.. సర్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్‌ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బంది పెట్టారని నివేదికలో పేర్కొన్నారు. అప్పటికే పది శాతం టికెట్లను ఫ్రీగా ఇస్తున్న ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యంపై మరో మరో 10 శాతం టికెట్లు కావాలని హెచ్‌ఏసీ ఒత్తిడి తెచ్చిందని సమాచారం. ఈ క్రమంలోనే లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు హెచ్‌సీఏ సిబ్బంది తాళాలు వేశారని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫార్సు చేసిందని సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com